రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

విలేఖరులు కావలెను

అన్ని జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు,
నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు,
మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)
అక్రిడిటేషన్ కార్డు ఇవ్వబడును
పూర్తి వివరములకు :
7396014218 / 6302990763
సంప్రదించగలరు
చల్లా శ్రీనివాసరావు
చీఫ్-ఎడిటర్



RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 44 | ఆదివారం 9 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 44 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 9 SUNDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00


## సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తుశిల్పి.. స్త్రీ మూర్తి



అమరావతి:సమాజ నిర్మాణానికి నిజమైన వాస్తు శిల్పి... స్త్రీ మూర్తి. తన కుటుంబాన్ని చక్కదిద్దడం నుంచి పరిపాలన, కార్య నిర్వహణ, వాణిజ్య వ్యాపారాలు, పరిశ్రమల నిర్వహణ వరకూ ప్రతి విభాగంలో మహిళామణులు తమ బాధ్యతను దిగ్విజయంగా పోషిస్తున్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శక్తి స్వరూపిణి అయిన ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నానంటూ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మహిళలు ఆర్ధికంగా స్వావలంబన సాధించేందుకు అవసరమైన అండదండలు అందిస్తుంది. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించి 11.5 లక్షల మందికి దాదాపుగా రూ.4 వేల కోట్ల ప్రయోజనాలు కలిగించే దిశగా అడుగులు వేస్తున్నాము. గౌరవ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల్ యోజన పథకాల ద్వారా అతివలు అధిక శాతం లబ్ధి పొందారు. స్త్రీ సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు నూతన ఆలోచనలు చేస్తున్న ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి ధన్యవాదాలు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాల మూలంగా మహిళలకి ఆర్థికపరమైన అంశాలపై అవగాహన మెరుగవుతోంది. అతివలు ఆర్థికంగా బలోపేతం అయితే కచ్చితంగా ప్రతి కుటుంబం తద్వారా సమాజం బహుముఖంగా సంపన్నం అవుతుంది. ఈ క్రమంలోనే వారి రక్షణ బాధ్యతలు కూడా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్య అంశంగా తీసుకుంటుంది. సామాజిక మాధ్యమాల ద్వారా, వివిధ రూపాల్లో మహిళల గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లేలా మాట్లాడే ప్రతి ఒక్కరిపైనా కఠినంగా వ్యవహరిస్తాము. మహిళల రక్షణ, సంక్షేమం మా ప్రభుత్వ బాధ్యత అని శ్రీ పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ జగన్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మహిళలు బాగుంటేనే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం బాగుంటుందని తెలిపారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారన్న నానుడి ఉందని అన్నారు.ఆ నానుడిని నమ్ముతూ ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మన ప్రభుత్వ కాలంలో మహిళల అభ్యున్నతి, సాధికారతకు పెద్దపీట వేస్తూ పాలన చేశామని పేర్కొన్నారు. అన్నిరంగాల్లో మహిళలను ప్రోత్సహించి, దాదాపు 32కు పైగా పథకాల ద్వారా వారికి భరోసా కల్పించామని, నామినేటెడ్ పదవులు, పనుల్లో 50 శాతం కేటాయిస్తూ తొలిసారిగా చట్టం చేశామని వివరించారు. గిరిజన, దళిత మహిళలను డిప్యూటీ సీఎం, హోంమంత్రి లాంటి పెద్ద పదవులతో గౌరవించామని పేర్కొన్నారు. మహిళల భద్రత, రక్షణ కోసం దిశ వ్యవస్థను ప్రవేశపెట్టామని జగన్ పేర్కొన్నారు.

## మార్కాపురంను జిల్లా చేస్తాం: సీఎం చంద్రబాబు



మార్కాపురం: ఏపీ సీఎం చంద్రబాబు ఇవాళ మార్కాపురంలో పర్యటించారు. మహిళా దినోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. మార్కాపురం జిల్లా చేస్తామని వెల్లడించారు. మార్కాపురంను జిల్లా చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్లు ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో నంద్యాలను జిల్లాగా చేసినా, మార్కాపురంను ప్రకాశం జిల్లాలోనే ఉంచారు. ఇవాళ చంద్రబాబు కొత్త జిల్లాపై స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇక పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు అండగా ఉంటామని తెలిపారు. త్వరలోనే పార్టీ పదవులు భర్తీ చేస్తామని, కష్టపడిన వారికే ప్రాధాన్యం ఉంటుందని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు నాయకుల పనితీరుపై నివేదికలు తెప్పించుకుంటున్నానని చంద్రబాబు వెల్లడించారు. అన్ని ఎన్నికల్లో మనం గెలిస్తే కార్యకర్తలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఎన్నికలోనూ గెలవడం ద్వారా రాష్ట్రంలో సుస్థిరపాలన వస్తుందని చెప్పారు. కార్యకర్తల శరీరంలోని ప్రతి రక్తపు బొట్టూ పసుపు రంగేనని చంద్రబాబు ఉద్ఘాటించారు. నాయకులు వెళ్లిపోవచ్చేమో కానీ కార్యకర్తలు ఒక్క అడుగు కూడా అటూ ఇటూ వేయరని అన్నారు. కార్యకర్తల రుణం ఎలా తీర్చుకోవాలనే దానిపైనే ఆలోచిస్తున్నామని చెప్పారు. కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించాలని మంత్రులు, ఎమ్మెల్యేలకు చెప్పినా నిర్వహించడంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆన్ లైన్ లో మీటింగులు జరిపినా... కార్యకర్తలతో ప్రత్యక్ష సమావేశాలు నిర్వహిస్తేనే ఆప్యాయత కనిపిస్తుందని అభిప్రాయపడ్డారు. మిమ్మల్ని కళ్లెదుట చూసుకుంటే మాట్లాడుతుంటే అనుబంధం పెరుగుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో కొందరు టీడీపీ నేతలు వైసీపీ వాళ్లతో లాలూచీ పడినట్టు తనకు తెలిసిందని, ఇలాంటివి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోనని హెచ్చరించారు. తాను ఈ మాట చెబితే... వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారని... ఏం, మా వాళ్లు మీతో లాలూచీ పడాలా? అని ప్రశ్నించారు. ప్రాణాలు పోగొట్టుకున్న కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా మేము? అంటూ నిలదీశారు.

## కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్: నారా లోకేశ్



కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే, ఆంధ్రప్రదేశ్‌కు చంద్రబాబునాయుడు అడ్వాంటేజ్ అని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఢిల్లీలో ఇండియా టుడే గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన కాంక్లేవ్ లో మంత్రి పాల్గొన్నారు. సీనియర్ జర్నలిస్ట్ రాజ్ దీప్ సర్దేశాయ్ అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.యువగళం పాదయాత్ర ద్వారా చాలా నేర్చుకున్నానని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, కష్టాలను స్వయంగా తెలుసుకొని పరిపూర్ణత సాధించానని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తన బాధ్యతలను విజయవంతంగా నెరవేరుస్తున్నానని చెప్పారు. రాజకీయాలకు పాదయాత్ర చాలా ముఖ్యమని, పాదయాత్ర రాజకీయాల్లో ఎంబీయే వంటిదని అన్నారు. పాదయాత్ర ద్వారా సమస్యలను మరింత బాగా అర్థం చేసుకోగలుగుతున్నానని, నియోజకవర్గాలకు వెళ్లినప్పుడు ప్రజలతో మమేకం అవుతున్నానని అన్నారు.

**విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం**

'విశాఖపట్నంలో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తాం. ఇందులో మరో ఆలోచనకు తావులేదు. వైటూకే విప్లవంలో హైదరాబాద్, దేశం లబ్ధి పొందింది. ఇప్పుడు ఏపీ వంతు. నైపుణ్యం గలిగిన మానవ వనరులు ఉన్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో ముందుకు వెళ్తున్నాం. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్‌లో మార్పులు తీసుకువస్తున్నాం. వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయాలనే ఆలోచన పాదయాత్రలో వచ్చింది. ఈ నెలాఖరునాటికి 350 సేవలను మనమిత్ర ద్వారా ప్రజలకు అందించనున్నాం. కుల ధ్రువపత్రాలు, హాల్ టికెట్లు, ఇతర పత్రాలు,ల్యాండ్ రికార్డులను సులభంగా వాట్సాప్ సేవలో పొందవచ్చు. ఇది ప్రారంభం మాత్రమే. భవిష్యత్‌లో మరిన్ని సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌కు అందరూ సిద్ధంగా ఉండాలి' అని పేర్కొన్నారు.

**కర్ణాటకకు బెంగుళూరు, తెలంగాణకు హైదరాబాద్ ఉంటే.. ఏపీకి చంద్రబాబు అడ్వాంటేజ్**

కర్ణాటకకు బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ నగరాలు ఉన్నాయని, కానీ ఆంధ్రప్రదేశ్‌కు మాత్రం చంద్రబాబునాయుడు ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబే మాకు అడ్వాంటేజ్ అన్నారు. ఈ శుక్రవారం టాటా పవర్‌తో 7 గిగా వాట్స్ ఒప్పందం జరిగిందని, సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఆయన అన్నారు. నైపుణ్యగణన కంటే కుల గణన చాలా సులభమని, రాష్ట్రంలో నైపుణ్య గణనను ఛాలెంజ్‌గా తీసుకుని పని చేస్తున్నామని తెలిపారు.

**ఏపీలో తెలుగు భాషను ప్రమోట్ చేస్తున్నాం**

త్రిభాషా విధానంతో మాతృభాషకు అన్యాయం జరుగుతుందని భావించడం లేదని నారా లోకేశ్ అన్నారు. భారతదేశంలోని భాషా వైవిధ్యమే దానిని అడ్డుకుంటుందని తెలిపారు. ఏపీలో తెలుగుభాషను ప్రమోట్ చేస్తున్నామని వెల్లడించారు. స్థానిక భాష తెలుగు అని, మాతృభాషల బలోపేతానికి ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. హిందీని బలవంతంగా రుద్దుతారని భావించడం లేదని పేర్కొన్నారు. నర్సులు, హోంకేర్‌ల కోసం జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో పలు ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని, కాబట్టి ఆ భాషలను కూడా నేర్చుకోవాలని అన్నారు. ఆధునిక ప్రపంచంలో బహుళ భాషలు నేర్చుకోవడం అవసరమన్నారు. ఈ విషయంలో ఎన్డీయేకు తాము బేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు

**.వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తనపై అక్రమంగా 23 కేసులు నమోదు చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, హత్యాయత్నం కేసు నమోదు చేశారని తెలిపారు. వైసీపీ హయాంలో చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో నిరసన తెలిపేందుకు కూడా అవకాశం లేదన్నారు. కానీ ఇప్పుడు జగన్ రెడ్డి ఎక్కడికైనా స్వేచ్ఛగా తిరుగుతున్నారని చెప్పారు. ఈరోజు ఉపముఖ్యమంత్రి కంటే జగన్‌కు భద్రత ఎక్కువగా ఉందని అన్నారు. వైసీపీ పాలనలో మద్యంలో అవినీతి, ఇసుక అక్రమ మైనింగ్ జరిగిందని, సుప్రీంకోర్టులో కేసు కూడా నడుస్తోందని తెలిపారు.

**మంగళగిరిలో భారీ మెజార్టీతో గెలుపొందాను**

1985 నుంచి తెలుగుదేశం పార్టీ గెలుపొందని మంగళగిరి నుంచి తాను 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశానని గుర్తు చేశారు. కానీ 2024 ఎన్నికల్లో పోరాడి 91 వేల భారీ మెజార్టీతో గెలిచానని అన్నారు. ఏపీలో ఇది మూడో అత్యధిక మెజార్టీ అని గుర్తు చేశారు. కష్టమైన హెచ్ఆర్డీ శాఖను ఎంచుకున్నట్లు చెప్పారు. తన భార్య బ్రాహ్మణి తన క్రెడిట్ కార్డు బిల్లును చెల్లిస్తుందని చెప్పారు. మహిళా దినోత్సవం ఒక్క రోజు మాత్రమే కాదు.. ప్రతిరోజూ జరుపుకోవాలని ఆయన అన్నారు.

## మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహార్



ఏలూరుమార్చి , 8 : శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా రక్షణకు రాత్రింబవళు పనిచేసే పోలీస్ సేవలు అభినందనీయమని జిల్లా ఇన్ చార్జి మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. శనివారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ లో ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ కృషితో మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణం కొరకు ఎంపీ ల్యాండ్ నిధుల నుంచి కేటాయించిన రూ. 64.80 లక్షలతో నిర్మించనున్న మహిళా పోలీస్ డార్మెటరీ భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం అభినందనీ యమన్నారు. ఏలూ రు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మహిళల బ్యారెక్స్ నిర్మాణం కొరకు తెలియజేసిన వెంటనే 24/7 ప్రజా రక్షణ కొరకు శ్రమిస్తున్న పోలీ సులకు తన వంతు సహాయం చేయాలని ముఖ్య ఉద్దేశంతో ఈ భవన నిర్మా ణానికి ఎంపీ ల్యాండ్ నుంచి 64 లక్షల 80 వేల రూపాయలను నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పోలీసు వ్యవస్థకు మెరుగైన వసతులు కల్పించాలని ముఖ్య ఉద్దేశ ంతో ఎంపీ నిధులను మం జూరు చే యడం జరిగిం దన్నారు. జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్ ముం దుగా అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ చేసినారు. ఈ సందర్భంగా మహిళా పోలీస్ డార్మెటరీ నిర్మాణానికి నిధులు కేటాయించిన ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్టా మహేష్ కుమార్ కు మహిళా పోలీసు సిబ్బంది, హోంగార్డులు తరపున ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), నగర మేయర్ నూర్జాహాన్ పెదబాబు, ఆర్ టి సి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు ఏలూరు రేంజ్ ఐజి జివిజి అశోక్ కుమార్, ఏలూరు కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రి రెడ్డి , అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ఏలూరు ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు ఆర్. ఐ పవన్ కుమార్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు, పలువురు పోలీస్ ఆధికా రులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరం - కాకినాడ మధ్య వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం వేగంగా అడుగులు

### 20 మున్సిపాలిటీ ద్వారా విడుదలయ్యే వ్యర్థాలు ఈ యూనిట్ కి తరలిస్తాం: మంత్రి పి నారాయణ



రాజమహేంద్రవరం మార్చి , 8 : రాజమహేంద్రవరం,కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ లతో పాటు చుట్టుపక్కల మున్సిపాలిటీల చెత్తను కొత్తగా ఏర్పాటు చేసే ప్లాంట్ కు తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర పురపాలక , పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డా పి నారాయణ తెలిపారు.శనివారం అనపర్తి నియోజక వర్గంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధనలో భాగంగా మున్సిపాలిటీల నుంచి వచ్చే చెత్త నుంచి ఆదాయం సమకూర్చే క్రమములో విద్యుత్ ను తయారు చేసే ప్లాంట్ లని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్లాంట్ ఏర్పాటు కోసం అనువైన ప్రదేశం గుర్తించడం కోసం అనపర్తి నియోజకవర్గంలోని బలభద్రపురం, కాపవరం గ్రామాల్లో స్థలాలను పరిశీలించినట్లు మంత్రి నారాయణ తెలియా చేశారు. క్షేత్ర స్థాయిలో పరిశీలన సందర్భంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులు పై అధికారులను వివరాలు అడిగి తెలుసు కోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఎర్పాటు చేసే క్రమంలో చుట్టుపక్కల మున్సిపాలిటీలకు అనుకూలంగా ఉండేలా స్థలాన్ని అన్వేషిస్తున్నట్లు , అందుకి మున్సిపల్ శాఖ ద్వారా ఉత్తర్వులను జారీ చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆలోచన లతో స్వచ్ఛ ఆంధ్ర సాధాన దిశగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు .ఇక్కడ ఏర్పాటు చేసే ప్లాంట్ లో 20 మున్సిపాలిటీల నుంచీ ససేకరించిన వ్యర్థాల నుంచి సంపద సృష్టి, విద్యుత్ ఉత్పత్తి చెయ్యడం జరుగుతుందని తెలిపారు.

# మహిళా సాధికారతకై అనునిత్యం కృషి చేస్తా



రాయల్ జర్నలిజం ( రేపల్లె ) మార్చి 08 : మహిళల సాధికారత కోసం అహర్నిశలు కృషిచేస్తానని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. శనివారం రేపల్లె మెడికల్ %ఆ% కల్చరల్ అసోసియేషన్ హాలులో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధ శాఖ మరియు బాపట్ల జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి,రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్ ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సెలగల రాజశేఖర్ బాబు, నెట్ క్యాప్ చైర్మన్ మాణిక్యాలరావు, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుషార్ డూడి, జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రెవిన్యూ శాఖ మంత్రి మాట్లాడుతూ రేపల్లె నియోజకవర్గం, జిల్లా నలుమూలల నుండి వచ్చిన నా కుటుంబ సభ్యులైన ఆడపడుచులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మార్చి 8 అనేది ఒక ప్రత్యేకమైన దినోత్సవం అని ఆయన అన్నారు. ఇది ఒక పండుగ రోజుని అన్నారు. మహిళ సమాజంలో అపారమైన సేవ చేస్తుందని అన్నారు. ఒక తల్లిగా, చెల్లిగా, బిడ్డగా, స్నేహితురాలిగా ఎన్నో పాత్రలు పోషిస్తుందన్నారు. తన కుటుంబానికి కాకుండా సమాజానికి కూడా మంచి జరిగే విధంగా స్త్రీ మూర్తి ఉంటుందన్నారు. స్త్రీ మూర్తిని కేవలం ఎనిమిదో తేదీన గుర్తుంచుకోవడమే కాకుండా ప్రతిరోజు గౌరవించాలన్నారు. ప్రతిరోజు వారికి సహకరిస్తూ మహిళాభివృద్ధికి కృషి చేయాలని ఆయన అన్నారు. మహిళల కృషి వలనే ఏ ప్రాంతమైన, రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుందన్నారు. నేను ఈరోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి నా తల్లి కారణమని వారి తల్లి పడ్డ కష్టం గురించి గుర్తు చేసుకున్నారు. ఈనాడు మహిళలు వంటింటి నుండి సమాజంలోనికి ఒక శక్తిగా ఎదిగారన్నారు. మహిళా సాధికారత, చైతన్యం కొరకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆయన అన్నారు. మహిళల అభివృద్ధి కోసం గతంలో డ్వాక్రా సంఘాల ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూడా మహిళల ఎదుగుదల, చేయూత కొరకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలను శక్తివంతులుగా చేసి వారిని ఆదుకోవాలని ఆయన అన్నారు. మహిళలు సురక్షితంగా ఉంటేనే ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. మహిళలను ప్రోత్సహించే విధంగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడానికి, మహిళల సమస్యలను తొలగించడానికి సఖి యాప్ ఏర్పాటు చేయడమైనదని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా పట్టభద్రుల శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్ర మాట్లాడుతూ, స్త్రీ లేనిదే జననం లేదని, సృష్టి లేదని, గమనం లేదని ఆయన అన్నారు. సృష్టికి సృష్టి మహిళా అనే సత్యం మనందరికీ తెలుసునని ఆయన అన్నారు. వంటింటికి పరిమితమైన మహిళ ఈనాడు అనేక రంగాలలో ముందుకు దూసుకుపోతున్నారని అన్నారు. భర్త డబ్బులు ఇస్తే వాడుకునే మహిళలు ఈనాడు భర్తకు ఎదురు డబ్బులు ఇచ్చే స్థాయికి ఎదిగారని ఆయన అన్నారు. మహిళలు వారి కాళ్లపై వాళ్లు నిలబడేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని అన్నారు. మహిళలు అన్నీ రంగాలలో వారి ఆధిపత్యాన్ని నిరూపించుకుంటున్నారని ఆయన అన్నారు. మహిళలు వారికి ఉన్నటువంటి శక్తి, సమర్థతను కుటుంబానికి పరిమితం చేయకుండా సమాజానికి పరిమితి చేయాలనే భావనతో ముందుకు వెళుతున్నారని ఆయన అన్నారు. ఈ సమాజంలో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మహిళలు ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. మహిళ యొక్క శక్తి, సమర్థత సమాజానికి ఉపయోగపడినప్పుడే ఈ సమాజం ముందుకు వెళ్లగలుగుతుందని ఆయన అన్నారు. భారతదేశంలో సావిత్రి పూలే కష్టపడి చదువుకొని మహిళలకు విద్యాబుద్ధులు నేర్పి వారి వృద్ధికి కృషి చేశారని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ మహిళలు వారి సమానత్వం, హక్కుల కోసం 1980 సంవత్సరం అమెరికాలోని న్యూయార్క్ పట్టణంలో తొలిసారి గలం విప్పి పోరాటం చేశారని తెలిపారు. వారి పోరాటాన్ని గుర్తించిన జర్మన్ ఉద్యమ మహిళా నాయకురాలు క్లారా జెటిన్ 1910 లో మహిళా దినోత్సవాన్ని జరపాలని నిర్ణయించారని ఆయన తెలిపారు. ఐక్యరాజ్యసమితి ఆమోదం మేరకు 1975 మార్చి 8 నుండి మహిళా దినోత్సవం జరుపుకుంటున్నామని తెలుపుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాలలో ముందడుగు వేయాలంటే మన కుటుంబంలో ఉన్నటువంటి మహిళలను ముందుగా బలపరచాలన్నారు. మహిళల సాధికారత మరియు వారికి అవకాశాలను కల్పించడానికి కొన్ని లక్ష్యాలను నిర్దేశించుకోవాలని అన్నారు. అందులో లింగ వివక్ష అనేది ఉండకూడదని అన్నారు. మహిళలు సమాజం వైపు అడుగు వేయడానికి సమానమైన విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. మహిళలకు పనిచేసే చోట,చదువుకునే చోట సమాజంలో పూర్తిస్థాయిలో భద్రత కల్పించాలని అన్నారు. వారికి ఆరోగ్య పరిరక్షణ చేపట్టడం, మహిళలు సొంతంగా నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మహిళలకు రాజకీయ, ఉద్యోగ, వ్యాపారాలలో సరైన అవకాశాలు కల్పించడంలో పూర్తిగా మహిళా సాధికారత గా భావించవచ్చని ఆయన అన్నారు. మహిళలను బలపరిస్తే కుటుంబం బలపడుతుందని ఆయన అన్నారు. కుటుంబం బలపడితే సమాజం బలపడుతుందని ఆయన తెలిపారు. ఆ విధంగా మొత్తం దేశం బలపడుతుందని అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో మనందరం కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లాలని ఆయన అన్నారు. ఈరోజు రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున మార్కాపురం లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలో మహిళల కొరకు జరిగే అభివృద్ధి కార్యక్రమాల గురించి, వివిధ శాఖల ద్వారా అందించే ప్రభుత్వ పథకాల గురించి ఆయన వివరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి తుషార్ డూడి మాట్లాడుతూ ముందుగా జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సభావేదిక పై మహిళలు తమ అనుభవాలను స్ఫూర్తిదాయకంగా ఉపన్యసించారన్నారు. ఇదే నిజమైన మహిళా దినోత్సవమన్నారు. మహిళలకు తగిన భద్రత రక్షణ కల్పిస్తే వారు ముందుకు సాగుతూ సమాజాన్ని ముందుకు



నడిపిస్తారన్నారు. మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యలను స్వేచ్ఛగా వ్యక్త పరిచేందుకు వీలుగా జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ లలో "మహిళా హెల్ప్ డెస్క్" ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా డొనోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 1 నుండి 7 వ తేది వరకు జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు, ఓపెన్ హౌస్, వైద్య శిబిరాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. "మహిళా సాధికారత వారోత్సవం" కార్యక్రమాలకు విస్తృత స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం పట్ల బలమైన నిబద్ధతను పోలీసు శాఖ ప్రదర్శించిందన్నారు. మహిళల భద్రత, సాధికారత, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకిత భావంతో విధులు నిర్వహిస్తుందని పునరుద్ఘాటించారు. మహిళ లకు సురక్షితమైన, సమ్మిళిత సమాజాన్ని పెంపొం దించడంలో పోలీసు శాఖ యొక్క దృఢ సంకల్పానికి ఈ కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. పోస్కో కేసులలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను స్వేచ్ఛ తెల్పవచ్చునన్నారు. పోలీస్ యంత్రాంగం మీకోసం, మీకు సహాయం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు. జిల్లాను సురక్షితంగా ఉంచుతూ మహిళలకు తగిన భద్రత కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, రేపల్లె నియోజకవర్గ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పి.ఎస్.కె నర్సింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించిన అంతర్జాతీయ మహిళాదినోత్సవవేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మర్చి 08 : అవయవ దానం కోసం మహిళా దినోత్సవం రోజు మహిళలు ముందుకు రావడం శ్లాఘనీయం అని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ అన్నారు. శనివారం రామకృష్ణాపురంలోని పి.ఎస్.కె నర్సింగ్ కళాశాలలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమమునకు ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అవయవదానం కోసం ముందుకు వచ్చిన మహిళలు పి.ఎస్.కె విద్యాసంస్థల కార్యదర్శి పేర్లి సంపత్ కుమారి, మరుప్రోలువారిపాలెం ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ అమిరిసెట్టి రమాదేవి లను ఆమె సత్కరించారు. సభకు బాపట్ల జిల్లా అవయవదాతల సంఘం అధ్యక్షులు డాక్టర్ కే సిద్ధార్థ అధ్యక్షత వహిస్తూ, అవయవ,శరీర దానం కోసం మరింతమంది మహిళ లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, పి ఎస్ కే విద్యాసంస్థల కరస్పాండెంట్ పేర్లి సునీల్ కుమార్, ఉపాధ్యాయ నాయకులు గురజాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సామాజిక హక్కులపై అవగాహన కలిగి ఉండాలి




రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మార్చి 08 : అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం సాధికారత సామాజిక మార్పుపై అవగాహనతో పాటు వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తించి చేసుకునే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత అన్నారు. శనివారం పట్టణంలో దళిత బహుజన రిసోర్స్ సెంటర్ సిటీ కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ లత మాట్లాడుతూ ఈ ఇంటా బయట ఎదుర్కొనే సమస్యలను మహిళల పునరుత్పత్తి హక్కులు మహిళలపై లైంగిక దోపిడీ లాంటి అనేక ఇతర సమస్యలను చర్చకు వస్తాయన్నారు. 1908 లో న్యూయార్క్ నగర వీధుల్లో తమ హక్కుల సాధన కోసం వేలాది మంది మహిళా కార్మికుల నిర్వహించిన విరోచిత పోరాటానికి గుర్తుగా మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ప్రకటించింది సుమారు 15 వేల మంది మహిళలు మహిళా హక్కుల ఉద్యమ నేత క్లారా జెట్కిన్ ఈ ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కవిత, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, భారతి, శేషమ్మ, వాసవి మొదలగున్నవారు పాల్గొన్నారు.

# మగువలే సృష్టికి మూలం : గాదె వెంకటేశ్వర్లు




రాయల్ జర్నలిజం ( గుంటూరు ) మార్చి 08 : మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళ మాధవి, టైమ్స్ ఆఫ్ ఇండియా వారిచే బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న ప్రముఖ వైద్యులు కవిత, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలు ఎదుగుదలకు కట్టుబడి ఉందని, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం లాంటి కార్యక్రమాలతోపాటు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సబ్సిడీలను కూడా ఈ ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా బెస్ట్ సర్వీస్ అవార్డు గ్రహీత ప్రముఖ వైద్యులు డాక్టర్ కవిత మాట్లాడుతూ ఇంటితోపాటు సమాజాన్ని కూడా తీర్చి దిద్దాల్సిన బాధ్యత మగువలదేనని, ఇంట్లో మన పిల్లల్ని సరైన పద్ధతిలో పెంచితే సమాజం కూడా మంచి పద్ధతుల నడుస్తుందని తెలియజేశారు. మన ఇంట్లో ఉన్న మగ పిల్లలకు స్త్రీల పట్ల ప్రవర్తించాల్సిన తీరును చెప్పాల్సిన బాధ్యత మన మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గాదె వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ మగువలే సృష్టికి మూలమని, ఈ సృష్టి కేవలం వారి వలనే నడుస్తుందని అన్నారు. అలాగే మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం ఏర్పాటు చేయడం కేవలం నామ మాత్రమేనని, ప్రతిరోజు మహిళలదే నని, వారు లేకుండా రోజు గడిచే పరిస్థితి లేదని అన్నారు. అలాగే మగువలు ప్రతి రంగంలో రాణించాలని, మహిళా పారిశ్రామికవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఎదగాలని ఆశించారు. అలాగే జనసేన పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని, జనసేన పార్టీ మహిళా విభాగానికి పవన్ కళ్యాణ్ ఎంత ఇష్టంగా వీర మహిళా విభాగం అని పేరు పెట్టుకోవడం లోనే పవన్ కళ్యాణ్ గారికి మహిళల పట్ల ఉన్న అభిమానాన్ని తెలియజేస్తుందని అన్నారు. అందులో భాగంగానే ఇటీవల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ లో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికలలో 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గ ని జనసేన పార్టీ తరపున స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్ గా ఎన్నుకోవడం జరిగిందని తెలియజేశారు. అలాగే కష్టపడిన ప్రతి వీర మహిళకి పార్టీలో పవన్ కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, ఎవరో కూడా కంగారు పడొద్దు అని, నాయకుడు మీద నమ్మకంతో ముందుకు సాగాలని తెలియజేశారు. అలాగే కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి వీర మహిళను శాలువాతో మరియు పూలతో సత్కరించారు. అలాగే మహిళా నాయకులు మరియు వీర మహిళలందరూ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పనిచేయడం తనకు ఎంతో ఇష్టంగా ఉందని, అలాగే గుంటూరు జిల్లాలో గాదె నాయకత్వంలో తమకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అలాగే జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ మహిళలందరూ పారిశ్రామిక వేత్తలుగా ఎదుగుతున్నారని, జనసేన పార్టీలో మహిళలందరికీ ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. అలాగే మన సాంప్రదాయాలను గౌరవిస్తూ ముందు తరంలో ఉన్న మహిళలను, అలాగే నేటి తరం మహిళలను మరి రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత నేటితరం మహిళా నాయకుల మీద ఉందని తెలియజేశారు. మంచి సమాజాన్ని సృష్టించడంలో మహిళల పాత్ర చాలా కీలకమైందని అన్నారు. ఇప్పటికే మహిళలందరూ పురుషులతో సమానంగా అన్ని రంగాలలో పోటీ పడుతున్నారని, రాబోయే రోజులలో పురుషుల కంటే ఎక్కువగా శ్రీను అన్ని రంగాల్లో దూసుకుపోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ పెన్న రీజినల్ మహిళా కోఆర్డినేటర్ బోనీ పార్వతి నాయుడు, కోఆర్డినేషన్ కమిటీ నెంబర్ పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, మహిళా కార్పొరేటర్లు, ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ జిల్లా మరియు పట్టణ విభాగాల మహిళా నాయకులు, వీర మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం

### రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి





రాయల్ జర్నలిజం, కుప్పం మార్చి 8 : చిత్తూరు జిల్లా కుప్పం మండలం చెక్కు నత్తం పంచాయతీ రైతు సేవ కేంద్రంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారని అన్నారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తుందన్నారు. అనంతరం రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి చెక్కునత్తం మణి పంచాయితీలోని మహిళా ప్రజా ప్రతినిధులు, మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మురళి, నాయకులు మునిరత్నం, తిమ్మప్ప, రాము, వెంకటాచలం, సంఘమిత్రలు కృష్ణప్ప, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యం



రాయల్ జర్నలిజం (చీరాల) మర్చి 08 : మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తూ వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తుందని చీరాల శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక మునిసిపల్ కార్యాలయంలో వద్ద మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య, ఆయన ధర్మపత్ని బాలకొండమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాలకొండయ్య మాట్లాడుతూ మహిళలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పొదుపు సంఘాల ద్వారా ప్రభుత్వం రుణాలు అందిస్తుందన్నారు. అంతే కాకుండా శక్తి యాప్ ప్రభుత్వం ఏర్పాటు చేసి మహిళాల అభివృద్ధికి అనుగుణంగా వివిధ రంగాలలో శిక్షణ ఇస్తుందని. నియోజకవర్గం అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. అనంతరం 126 మెప్మా గ్రూప్ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.3.80 కోట్ల చెక్కు పంపిణీ చెక్కులను ఎమ్మెల్యే కొండయ్య అందచేశారు. ప్రతిభ కనపరిచిన ఆర్పి లకు ప్రశంసా పత్రం అందజేశారు, కార్యక్రమం లో హ్యాండ్లూమ్ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత, మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్, సీఎంఎం కొండయ్య, కూటమి మహిళా నాయకురాలు, మున్సిపల్ కౌన్సిలర్లు, తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు నాయకురాలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బాపట్ల డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా జి.భాస్కరరావు

రాయల్ జర్నలిజం (బాపట్ల) మర్చి 08 : బాపట్ల డివిజన్ విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఈ.ఈ)గా జి.భాస్కరరావు శనివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. పల్నాడు జిల్లా నందు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (డి.ఈ) గా విధులు నిర్వహించి పదోన్నతి పై బాపట్ల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పనిచేసిన జి.ఆంజనేయులు పదోన్నతి పై బాపట్ల జిల్లా సూపరిన్టెంట్ ఇంజనీర్ గా పదోన్నతి పొందారు, ఆయన స్థానంలో భాస్కర్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పదవి బాధ్యతలు స్వీకరించారు. అయినను బాపట్ల డి.ఈ శ్రీనివాసరావు, పొన్నూరు డిఈ శ్యామ్, డివిజన్లోని ఏ.ఈ లు మరియు సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.



# మహిళలు సమాజానికి వెన్నెముకలు




రాయల్ జర్నలిజం (రేపల్లె) మార్చి 08 : మహిళలు సమాజానికి వెన్నుముక లాంటి వారిని రాష్ట్ర సమాచారపౌర సంబంధాల, గృహ నిర్మాణశాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. శనివారం రేపల్లె పట్టణంలోని ఎం.సీ.ఏ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఇన్ ఛార్జ్ మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఇన్ ఛార్జి మంత్రి మాట్లాడుతూ అమెరికాలో 15వేల మంది మహిళలు కొన్ని నెలల పాటు పోరాడిన ఫలితంగా మహిళలలు మార్చి 8వ తేదీని మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు. మహిళలు పురుషుల కంటే దీటుగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా రని బాగా అభివృద్ధి చెందాలని ఆయన తెలియజేశారు. మహిళలు పొలంపనులు చేసుకునే స్థాయి నుండి కార్పొరేట్ ఆఫీసులు నిర్వహించే స్థాయికి చేరారని ఆయన అన్నారు. రాష్ట్రంలో వివక్షత లేని సమాజం నిర్మాణానికి మహిళలు కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటిలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలని లక్ష్యంతో పనిచేస్తు న్నారని ఆయన అన్నారు. రాష్ట్రం లో తల్లిదండ్రులు ఆడపిల్లలన ు చదివించి వారి జీవితాలను చక్కగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అందించ డానికి చర్యలు తీసు కుంటున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో నవంబర్ నుండి 80 లక్షల మంది మహిళలకు 35 వేల కోట్ల రూపాయలు సంక్షేమ పథకాలు అందించడానికి లక్ష్యంగా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియ జేశారు.రాష్ట్రం లోదీపం-2 పథకాన్ని అమలు చేస్తున్నా మన్నారు. సంవత్సరానికి మూడు ఉచితం గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో 65 లక్షల మందికి పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 9వేల కోట్ల రూపాయలతో తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ఇప్పటికే అన్న క్యాంటీన్లు, దీపం పథకాలను, పెన్షన్లు కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని గత ప్రభుత్వం అక్రమ ంగా అరెస్ట్ చేయడం జరిగిందని ముఖ్యమంత్రి భార్య భువనేశ్వరి అధైర్య పడకుండా నిజాన్ని నిర్భయ ంగా ప్రజలకు చెప్పడానికి ఎప్పుడు ఇంటి నుండి బయటకు రాని ఆమె బయటికి వచ్చి ప్రజల సహకార%శీ%తో పోరాటాలు చేయడం జరిగిందని మంత్రి చెప్పారు. భువనేశ్వరి అమ్మకు తోడుగా వేలాది మంది ప్రజలు గ్రామలు,పట్టణాల నుండి సహకారం అందించి ఆమెకు తోడుగా నిలిచారన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసంనారా చంద్రబాబునాయుడు అనేక కార్యక్రమా లు చేపట్టారు అన్నారు. సమాజానికి మహిళలు అపారమైన సేవలు అందించారని వారిని ప్రతిరోజు గౌరవించాల ని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా 592 స్వయం సహాయక సంఘాలకు 13.6 కోట్ల రూపాయల మెగా చెక్కును రాష్ట్ర మంత్రులు మహిళలకు పంపిణీ చేశారు. పీ.ఎం.ఈ.జీ.పి కార్యక్రమం క్రింద 75 స్వయం సహాయక సంఘాలకు 1 కోటి .......95 లక్షల రూపాయల చెక్కునుమహిళలకు మంత్రులు అందజేశారు. రేపల్లె మెప్మా ద్వారా 169 స్వయం సహాయక సంఘాలకు 13.5 కోట్ల రూపాయల చెక్కును మంత్రులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 33 మంది మహిళలను రాష్ట్ర మంత్రులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, నెడ్ క్యాప్ చైర్మన్ మాణిక్యాల రావు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ రాజశేఖర్ బాబు, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, రేపల్లె రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్. రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# వివాదం పేరుతో సరిహద్దు రాళ్లు, కంచె ధ్వంసం



కృష్ణా(గన్నవరం): గన్నవరం పట్టణ శివారు రాజీవ్‌నగర్ కాలనీకి సమీపంలో సర్వే నెం:449/2లో కొనుగోలు చేసిన భూమి ప్రభుత్వ స్థలం అంటూ కొందరు గుర్తుతెలియని వ్యక్తులు సరిహద్దు రాళ్లు, కంచెను గురువారం అర్ధరాత్రి తొలగించారు. బుద్ధవరం సర్వే నెం:449, 450లో సుమారు ఎనిమిది ఎకరాల చెరువు పూర్వం ఉంటేది. అందులో మూడు ఎకరాలను ప్రభుత్వం పేదలకు




ఇంటి స్థలాలు కేటాయించింది. మిగిలిన ఐదు ఎకరాల్లో సుమారు 1.49 ఎకరాలను ఓ ప్రైవేట్ లేఅవుట్ నిర్వాహకులు కబ్జాకు పాల్పడ్డారు. అనంతరం మిగిలిన భూమిని కూడా పరిసర ప్రాంతాలకు చెందిన పేదలు ఆకట్టుకున్నారు. ఆకట్టుకున్న భూమిలో ఇళ్లు నిర్మించని ఆక్రమణదారుల్లో కొందరు స్థలాలు విక్రయించుకోగా పదిమంది చేతులుమారి 2011లో నర్రా ఝాన్సీలక్ష్మి, శ్రీనివాసరావు నుంచి గొల్లనపల్లికి చెందిన దొండపాటి ధాత్రి, పురుషోత్తపట్నానికి చెందిన గుమ్మడి ఉషారాణి 18.49, పది సెంట్ల చొప్పున కొనుగోలు చేశారు. తాజాగా ఆస్థలం తమ కులానికి చెందినదని.. వైసీపీ నాయకులు అంటూ కొందరు యువకులు సరిహద్దు రాళ్లను ధ్వంసం చేశారు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల టీడీపీ నాయకులు.. పార్టీ ఆవిర్భావం నుంచి ధాత్రి, ఉషారాణి కుటుంబాలు టీడీపీకి విశేష సేవలందించాయన్నారు. వైసీపీ ముసుగుతో సరిహద్దు రాళ్లు, కంచె ధ్వంసం చేసిన యువకులపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలాఉండగా అధికారులు చట్టపరంగా స్థలం ప్రభుత్వానికి అంటే వదిలేయటానికి తాము సిద్ధమని.. ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు కంచె, సరిహద్దు రాళ్లను తొలగించడంపై చర్యలు చేపట్టాలని తహసీల్దార్ శివయ్యకు వినిపత్రం అందించారు.

# మహిళా దినోత్సవం సందర్భంగా రూ. 131.82 కోట్ల రుణాల పంపిణీ..

**ఏలూరు**(రాయల్ జర్నలిజం)మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సర్. సిఆర్ రెడ్డి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన వివిధ శాఖల స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ స్టాల్స్ ను శనివారం జిల్లా ఇన్ చార్జ్ మంత్రి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, ఏలూరు శాసన సభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి), నగర మేయర్ నూర్జహాన్ పెదబాబు, ఆర్ టి సి రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తదితరులు సందర్శించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార స్టాల్ మరింత ఆకట్టుకుంది. వివిధ స్వయం సహాయ సంఘాలు తయారుచేసిన వివిధ ఆహార ఉత్పత్తులు, జ్యూట్ బ్యాగులు తదితర స్టాల్స్ ఏర్పాటు చేశారు. వీటితోపాటు వ్యవసాయశాఖ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో కూడా స్టాల్స్ ఏర్పాటు చేశారు. మహిళల రక్షణ కొరకు మహిళా పోలీస్ సిబ్బందితో ఏర్పాటు చేసిన

# మహిళలకు పటిష్ట భద్రత కల్పిస్తున్నాం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) మార్చి 08 : మహిళల ఫిర్యాదులు స్వీకరించడానికి ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో “మహిళా హెల్ప్ డెస్క్” ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం బాపట్ల జిల్లా రేపల్లె పట్టణంలోని మెడికల్ %డ% కల్చరల్ అసోసియేషన్ ఫంక్షన్ హాల్ లో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలశాఖ, గృహ నిర్మాణ మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్, బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఐఏఎస్, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, ఆంధ్రప్రదేశ్ లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పిల్లి మాణిక్యారావు ఇతర జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు మహిళా మణులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ శాఖ మహిళా సాధికారత వారోత్సవాలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలలో ప్రతి సబ్ డివిజన్ నుండి ప్రథమ బహుమతి పొందిన 10 మంది విద్యార్థినిలకు ప్రశంసా పత్రాలు, మెమొంటో లను అందించడం జరిగింది. బాపట్ల పోలీస్ సబ్ డివిజన్ నుండి బల్లికురవ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటుపల్లి గ్రామంలో గల కస్తూరిబా గురుకుల పాఠశాలకు చెందిన యు.గాయత్రీ, బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థిని ఎమ్.విద్యాకుసుమ, చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పిట్టలవానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.మేరీ జెస్సి లు రేపల్లె సబ్ డివిజన్ నుండి అడవులదీవి పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవులదీవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.గీతిక, రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్.ఎన్.బి.టి డిగ్రీ కళాశాల విద్యార్థినిలు పి.అమూల్య, బి.లిఖిత యామిని లు, చీరాల సబ్ డివిజన్ నుండి చీరాల 2టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఏపీ మోడల్ స్కూల్, వి.ఆర్.ఎస్ అండ్ వై.ఆర్.ఎన్ కళాశాల విద్యార్థినిలు జి.మానస, షేక్.రుక్సానా, చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య విద్యార్థిని ఎమ్.ప్రణవి లు, బాపట్ల ఐటి కోర్ విభాగంలో విధులు నిర్వహించే మహిళా కానిస్టేబుల్ కీర్తి వర్మ తదితరులు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మహిళా కానిస్టేబుల్ కీర్తి వర్మ మహిళల అభ్యున్నతి, సాధికారిత గురించి ఇచ్చిన ప్రసంగం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. సభావేదిక పై మహిళలు తమ అనుభవాలను స్ఫూర్తిదాయకంగా ఉపన్యసించారన్నారు. ఇదే నిజమైన మహిళా దినోత్సవమన్నారు. మహిళలకు తగిన భద్రత రక్షణ



కల్పిస్తే వారు ముందుకు సాగుతూ సమాజాన్ని ముందుకు నడిపిస్తారన్నారు. మహిళలకు అండగా ఉంటూ వారి సమస్యలను స్వేచ్ఛగా వ్యక్త పరిచేందుకు వీలుగా జిల్లాలోని 32 పోలీస్ స్టేషన్ లలో “మహిళా హెల్ప్ డెస్క్” ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 1 నుండి 7 వ తేది వరకు జిల్లాలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించడం జరిగిందన్నారు. దానిలో భాగంగా వ్యాస రచన, వక్తృత్వ, పెయింటింగ్ పోటీలు, ఓపెన్ హౌస్, వైద్య శిబిరాలు ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. “మహిళా సాధికారత వారోత్సవం” కార్యక్రమాలకు విస్తృత స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా మహిళా సంక్షేమం పట్ల బలమైన నిబద్ధతను పోలీసు శాఖ ప్రదర్శించిందన్నారు. మహిళల భద్రత, సాధికారత, నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ అంకిత భావంతో విధులు నిర్వహిస్తుందని పునరుద్ఘాటిం చారు. మహిళలకు సురక్షితమైన, సమ్మిళిత సమాజాన్ని పెంపొందించడంలో పోలీసు శాఖ యొక్క దృఢ సంకల్పానికి ఈ కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయన్నారు. మహి ళలు, పిల్లలపై జరిగే నేరాలను అరికట్టేందుకు వారికి సుం క్షితమైన వాతావరణాన్ని కల్పించడానికి తగిన భద్రతను పెంపొం దించడానికి బాపట్ల జిల్లా అంతటా మొత్తం 135 మంది మహిళా పోలీసు సిబ్బందిని వ్యూహాత్మకంగా నియమిం చామన్నారు. జిల్లా అంతటా ఉన్న అన్ని మహిళా, బాలికల వసతి గృహాలలో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయించామన్నారు. పోక్సో కేసులలో నిందితులకు కఠినమైన శిక్షలు పడేవిధంగా చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మహిళలు స్వచ్ఛందంగా వచ్చి వారి సమస్యలను పోలీస్ స్టేషన్ కు వచ్చి స్వేచ్ఛగా తెల్పవచ్చునన్నారు. పోలీస్ యంత్రాంగం మీకోసం, మీకు సహాయం అందించేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటుందన్నారు.

# చీరల దొంగలు ఎవరు..? ఇంద్రకీలాద్రిలో స్కామ్‌పై మరోసారి విచారణ..

అమరావతి : విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలోని అమ్మవారి చీరల కుంభకోణంపై మరోసారి ఎంక్వైరీ కొనసాగుతోంది. ఏపీ దేవదాయ ధర్మదాయ శాఖ నియమించిన ప్రత్యే కమిటీ.. ఇంద్రకీలాద్రికి చేరుకుని చేరుకుని అమ్మవారి శారీస్ స్కామ్ లెక్కలు తేల్చేందుకు వివరాలు సేకరించారు. ఆలయంలోని ఫైల్స్‌ను సేకరించిన అధికారులు.. వాటి ఆధారంగా ఇవాళ కూడా విచారణ చేయనున్నట్లు తెలుస్తోంది. 2018-19 సంవత్సరంలో సుమారు 1.68కోట్ల విలువైన చీరలకు సంబంధించిన లెక్కల్లో అవకతవకలు జరిగాయని అప్పటి ఎగ్జిక్యూటివ్ అధికారి సురేష్‌బాబు.. ఆ విభాగానికి సంబంధించిన గుమస్తా సుబ్రహ్మణ్యంపై సస్పెన్షన్ వేటు వేశారు. సురేష్‌బాబు తర్వాత ఈఓగా పనిచేసిన భ్రమరాంబ కూడా చీరల స్కామ్ వ్యవహారంపై విచారణకు ఆదేశించారు. ఏఈఓ సుధారాణి విచారణాధికారిగా ఎంక్వైరీ పూర్తి చేసి నివేదికను రూపొందించారు. దాని ప్రకారం లెక్కల్లో అవకతవకలు ఉన్నాయని నిర్ధారించారు.ఏకంగా పదుల సంఖ్యలో చీరలు కనిపించకుండా పోయాయని అధికారులు తేల్చారు. చీరల విభాగంలో పక్కదారి పట్టించిన 1.68 కోట్లను తిరిగి దేవస్థానానికి తిరిగి కట్టించాలని కమిటీ సూచించింది. అప్పట్లో సస్పెండ్ అయిన గుమస్తా సుబ్రహ్మణ్యంకి నోటీసులు కూడా జారీ చేశారు. కానీ.. అతను కోర్టును ఆశ్రయించడంతో మరోసారి నోటీసు ఇచ్చి సంజాయిషీ తీసుకోవాలని ఆదేశించింది. అయితే.. మారిన రాజకీయ పరిణామాలతో కొందరు పెద్దలను ప్రసన్నం చేసుకుని మళ్లీ విధుల్లో చేరిపోయారు.పక్కాగా ఆధారాలతో అక్రమాలు తేలినా ఒక్క రూపాయి కట్టించకపోవడంపై విమర్శలు వ్యక్తం అయ్యాయి. గుమస్తా సుబ్రహ్మణ్యం మాత్రం దేవస్థానానికి గతంలో ఎన్నడూ లేనివిధంగా 5కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందని చెప్తే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో.. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక విజయవాడ దుర్గగుడిలో ప్రత్యేక కమిటీ విచారణ చేపట్టింది. సదరు కమిటీ విచారణ కోసం ఇంద్రకీలాద్రికి వెళ్లడంతో దుర్గమ్మ చీరల స్కామ్ ఆసక్తి రేపుతోంది.

## ఆస్తి పన్నుదారులకు అదిరిపోయే గుడ్ న్యూస్.. 90 శాతం డిస్కౌంట్..!

హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్ఎంసీ ఎగిరిగంతేసే శుభవార్త వినిపించింది. ఆస్తిపన్ను చెల్లింపుదారులకు భారీగా డిస్కౌంట్ ప్రకటిస్తూ.. ఓటీఎస్ ప్రకటించింది. ఈ పన్నుపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది. కేవలం 10 శాతం వడ్డీ చెల్లిస్తే సరిపోతుందని క్లారిటీ ఇచ్చింది. ఈ మేరకు పురపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉతర్వులు జారీ చేశారు. జీహెచ్ఎంసీ ఈ సారి ఆస్తి పన్నుకు సంబంధించి రూ.2 వేల కోట్ల వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టుగా తెలిపారు.హైదరాబాద్ నగరవాసులకు జీహెచ్ఎంసీ అదిరిపోయే గుడ్ న్యూస్ వినిపించింది. ఆస్తి పన్ను చెల్లింపు బకాయిదారులకు భారీ ఆఫర్ ఇచ్చింది. ఏకంగా 90 శాతం డిస్కౌంట్ ఇచ్చింది. కేవలం 10 శాతం చెల్లిస్తే చాలని తెలిపింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. అయితే.. మొత్తం ఒకేసారి పన్ను బకాయిలు చెల్లించేలా మరోకసారి ఓటీఎస్‌ను అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. ఈసారి.. పన్నుపై వడ్డీని 90 శాతం మాఫీ చేస్తున్నట్టు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఓటీఎస్ పథకాన్ని ఉపయోగించుకొని హైదరాబాద్ నగరంలోని ఆస్తి పన్ను బకాయిలు ఉన్నవారు వెంటనే క్లియర్ చేసుకోవాలని దాన కిషోర్ సూచించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఓటీఎస్‌లో మొత్తం పన్నుతో పాటు వడ్డీ 10 శాతం చెల్లిస్తే సరిపోతుందని దాన కిషోర్ వెల్లడించారు. గతేడాది ప్రవేశపెట్టిన ఓటీఎస్ వల్ల దాదాపు లక్ష మంది వినియోగదారులు ఆస్తి పన్ను చెల్లించినట్టుగా గుర్తుచేశారు. జీహెచ్ఎంసీ ఈ సారి ఆస్తి పన్నుకు సంబంధించి రూ.2 వేల కోట్ల వసూలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టుగా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఓటీఎస్‌కు అంగీకరించడంతో ఆశించిన స్థాయిలో టాక్స్ వసూలు అవుతాయని జీహెచ్ఎంసీ భావిస్తోంది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం ఆస్తి పన్ను బకాయిలు దాదాపు రూ.4 వేల కోట్ల వరకు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇందులో ప్రభుత్వానికి సంబంధించిన పన్నులు రూ.3 వేల కోట్లు ఉన్నాయని పేర్కొంది. మిగిలిన రూ.1000 కోట్లు గ్రేటర్‌లోని సుమారు 2 లక్షల మంది నుంచి జీహెచ్ఎంసీకి రావాల్సి ఉంది. ఈ పెండింగ్ బకాయిలకు వడ్డీ కలిపితే.. రూ.2500 కోట్ల వరకు అవుతోంది. ఓటీఎస్ పథకం ద్వారా 90 శాతం వడ్డీ డిస్కౌంట్ ఇస్తే రూ.1150 కోట్ల వరకు వస్తుందని అంచనా వేస్తున్నారు.తొలిసారిగా 2020లో ఓటీఎస్‌ను అమలు చేశారు. 2020 నుంచి 2024 మార్చి వరకు మూడుసార్లు ఓటీఎస్ అమలు చేశారు. అందులో రూ.320 కోట్లు రాబట్టింది. అయితే.. మరోసారి ఆస్తి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీమాఫీ చేయనున్నారు. ఈ స్కీమ్ కింద ఆస్తి పన్ను బకాయిదారులు కేవలం 10 శాతం వడ్డీతో పెండింగ్ బకాయిలు చెల్లిస్తే సరిపోతుంది. 2024లో ప్రాపర్టీ ట్యాక్స్ కట్టకుండా పెండింగ్ పెట్టిన వారికి ఓటీఎస్ కింద డిస్కౌంట్ ఇచ్చి పన్ను పూర్తిగా వసూలు చేయాలని జీహెచ్ఎంసీ భావిస్తోంది.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డారా.. అయితే మీకు గుడ్‌న్యూస్..

హైదరాబాద్: మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారు. దీని వల్ల కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహించి.. ఛలాన్లు విధించడం.. లైసెన్స్ రద్దు వంటి చర్యలను తీసుకుంటున్నారు. లోక్ అదాలత్ ద్వారా కేసులను త్వరగా పరిష్కరించుకోవాలని సూచిస్తున్నారు. దీని ద్వారా ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్క రించుకోవచ్చని తెలిపారు. దీనికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. ఈ విషయం తెలిసినా.. మందుబాబులు వినడం లేదు. మద్యం సేవించడమే కాదు.. అతి వేగంగా వాహనాల నడిపి ప్రమాదాల బారిన పడుతున్నారు. అంతే కాదు.. అటుగా వచ్చే వాళ్ల వాహనాలను ఢీ కొనడంతో.. వారి ప్రాణాలు కూడా పోయే పరిస్థితికి తీసుకొస్తున్నారు. దీని కారణంగా అధిక శాతం మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు ఉన్నాయి. దీంతో వారిపైనే ఆధారంగా బతుకుతున్న వారి కుటుంబాలకు తీరని వేదనను మిగుల్చుతున్నారు. మరికొంత మంది వికలాంగులుగా మారి.. జీవితాంతం బాధపడుతు న్నారు. ఇలా మద్యం సేవించి వాహనాలు నడిపితే.. తీవ్ర పరిణామాలు ఉంటాయి. ఇలాంటి సమస్యల నుంచి రక్షించేందుకు పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని



నిర్వహిస్తుంటుంది. అప్పుడప్పుడు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే జరిగే అనర్థాలపై వారికి పూర్తి అవగాహనను కల్పిస్తున్నారు.మందు తాగి వాహనం నడిపితే.. ఎలాంటి జరిమానాలు ఉంటాయో అందరికీ తెలిసిందే. మొదటి సారి పట్టుబడితే.. జరిమానాతో వదిలేస్తారు. దానిని కోర్టులో కట్టి.. తమ వాహనాన్ని తెచ్చుకోవచ్చు. ఇక వరుసగా ఇలానే మూడు సార్లు పట్టుబడితే వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దవుతుంది. ఒకసారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేస్తే మళ్లీ తీసుకోవడం చాలా కష్టం. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులో మోతాదుకు మించి పరీక్షలో తేలితే జైలు శిక్షకూడా ఖరారు చేస్తున్నారు. కేసు తీవ్రత ఆధారంగా రెండు నుంచి వారం రోజుల పాటు జైలు శిక్ష విధిస్తారు.ఇలా డ్రంక్ అండ్ డ్రైవ్, ఇతర కేసుల కారణంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న వాహనాల యజమానులు, తమ కేసులు త్వరగా పరిష్కరించు కోవడానికి పోలీసులు ఓ పరిష్కార మార్గాన్ని సూచించారు. హైదరాబాద్ లో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను వీరు ఉపయోగించుకోవచ్చన్నారు. తమ స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి.. కేసు వివరాలను అందజేసి.. లోక్ అదాలత్ ద్వారా సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. దీంతో కేసుల పరిష్కారం వేగవంతమవుతుందని పోలీస్ ఉన్నత అధికారులు తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పోలీ సులు సూచించారు. ఈ అవకాశం ఈ రోజు మాత్రమే ఉంటుందని తెలిపారు. వాహనదారులు ఈ పరిస్థితికి రాకుండా.. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎక్కడికక్కడ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. వారితో పాటు వారి ఫ్యామిలీ మెంబర్లను కూడా పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. అయినా ఇలా కొంత మంది పోలీసులకు దొరికి ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఒకే ఒక్క కాలనీని టార్గెట్ చేసిన దొంగలు.. నిద్ర మత్తు వీడే సరికి కోట్లకు కోట్లే..



అమరావతి :గుంటూరులోని విద్యానగర్ ప్రాంతం.. ధనవంతులు నివసించే కాలనీగా పేరుంది. కాలనీలో రెండు అపార్ట్ మెంట్స్ లోని చోరీ చేసిన దొంగలు 2.5 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు, 2.5 లక్షల రూపాయల నగదు అపహరించుకుపోయారు. విద్యానగర్ లోని సాయి నివాస్ అపార్ట్ మెంట్లో సిద్దాబత్తుని వెంకట చంద్రమోహన్ నివసిస్తున్నారు. ఆయన పెయింట్స్ అండ్ శానిటర్నీ షాపు నిర్వహిస్తున్నారు. అయితే ఆమయన తమ కుమార్తె పెళ్లి కోసం రెండు నెలల క్రితం 1 కేజీ 200 గ్రాముల బంగారు ఆభరణాలను చేయించి ఇంట్లో పెట్టారు. అయితే కుటుంబ సభ్యులతో కలిసి చంద్రమోహన్ బయటకు వెళ్లారు. ఇది గమనించిన దొంగలు ఇద్దరూ మెయిన్ గేట్ పక్కనున్న కిటీకీ గ్రిల్స్ తీయడంతో పాటు మెయిన్ గేట్ ను దొంగతాళం చెవితో ఓపెన్ చేశారు. తర్వాత లోపలకి వెళ్లిన దొంగలు కోటి ఇరవై లక్షల రూపాయల విలువ చేసే ఆభరణాలు, రెండు లక్షల రూపాయల నగదు తీసుకొని వచ్చిన దారినే బైక్ పై వెళ్లిపోయారు. ఆ తర్వాత ఇంటికి వచ్చిన వ్యాపారి చోరీ జరిగిందని తెలుసుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు.సాయి నివాస్ అపార్ట్ మెంట్ కు దగ్గరలోనే ఉన్న అక్షయ లీలా అపార్ట్ మెంట్ లో మిర్చి వ్యాపారి చిరంజీవి లాల్ నివసిస్తుంటారు. ఆయన తన భార్యతో కలిసి బెడ్ రూంలో నిద్రపోయారు. తెల్లవారి లేచి చూసేసరికి బెడ్ రూంలో ర్యాక్స్ తెరిచి ఉన్నాయి. దీంతో అనుమానం వచ్చిన వ్యాపారి కొడుకును నిద్ర లేపి ఏం జరిగిందో పరిశీలించమన్నారు. ఆ తర్వాత చుట్టు పక్కల ఉన్న సిసి కెమెరాలు పరిశీలించారు. అపార్ట్ మెంట్ పక్కనే ఉన్న నిర్మాణం ప్రాంతం నుండి నిచ్చెన ద్వారా కిటీకికి ఉన్న తీగెలు తొలగించి అపార్ట్ మెంట్లోకి ఒక వ్యక్తి వచ్చినట్లు సిసి కెమెరా విజువల్స్ రికార్డ్ అయింది. దీంతో చోరీ జరిగిందని నిర్ధారించుకున్న వ్యాపారి పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇంట్లోని 1కేజి 300 గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు యాభై వేల రూపాయల నగదు పోయినట్లు గుర్తించారు.రెండు ఘటనల్లో 2.5 కోట్ల రూపాయల విలువ చేసే బంగారు ఆభరణాలు, 2.5 లక్షల రూపాయల నగదు పోవడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. డిఎస్పీ అరవింద్ తో పాటు పట్టాభిపుం పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. నిందితుల కోసం ప్రత్యేక బ్రుందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు.

## బంగారు రథంపై విహరించిన ఆదిదంపతులు.. మల్లన్నకు వైభవంగా ఆరుద్ర పూజలు



నంద్యాల : జిల్లా శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా లోకకళ్యాణార్థం శ్రీస్వామి అమ్మవారికి దేవస్థానం ఈవో శ్రీనివాసరావు స్వర్ణరథోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా వేకువజామునే శ్రీ మల్లి కార్జునస్వామికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించారు. అనంతరం స్వర్ణరథోత్సవంలో ఆశీనులైన శ్రీ స్వామి అమ్మవారికి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేసి కర్పూర హారతులిచ్చారు. స్వర్ణరథాన్ని ఆలయ ఎదురుగల గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు మళ్లీ నంది మండపం నుంచి గంగాధర మండపం వరకు భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు, గిరిజనుల నృత్యాలు మేళతాళాలతో వైభవంగా ఊరేగించారు.ఈ స్వర్ణరథోత్సవంలో ఊరేగుతున్న ఆదిదంపతులను దర్శించు కోవడానికి.. వందలాదిగా స్థానికులు, భక్తులు తరలివచ్చి స్వర్ణరథోత్సవం తిలకించారు. స్వర్ణరథంలో ఆసీనులైన శ్రీస్వామి అమ్మవారు ఆలయ ప్రధాన వీధిలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అయితే ప్రతీమాసం ఆరుద్ర నక్షత్రం రోజు ఈస్వర్ణరథోత్సవాన్ని నిర్వహిస్తామని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

## తండ్రి కలను తీర్చిన తనయ.. అతి చిన్న వయసులో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక



అమరావతి : అతి చిన్న వయసులో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికై శభాష్ అని ప్రశంసలు పొందుతున్న మహిళ కెంబూరి నైమిశా. అతి చిన్న వయసులో జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికైన యువతి. విజయనగరం జిల్లా చీపురుపల్లికి చెందిన కెంబూరి నైమిశా చిన్నతనం నుంచి పట్టుదలతో ఉండేది. పెదనాన్న కెంబూరి రామ్మోహన్ రావు ఎంపీగా పని చేయగా, పెదనాన్న కెంబూరి లక్ష్మణ్ మోహన్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఐజి) గా రిటైర్ అయ్యారు. ఈమె మేనత్త కిమిడి మృణాళిని ఏపి రాష్ట్ర మంత్రిగా పనిచేశారు. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కావడంతో కెంబూరి నైమిశా ఇంటికి నిత్యం వందలాదిమంది ప్రజలు వచ్చి తమ ఇబ్బందులను విన్నవించుకొని సహాయం చేయమని కోరుతుండేవారు. చిన్నతనంలోనే అలాంటి ఎన్నో సమస్యలను దగ్గరుండి చూసిన నైమిశా తాను కూడా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలని అనుకునేది. అంతేకాకుండా తన తండ్రి భరత్ మోహన్ బ్యాంకు మేనేజర్ గా పనిచేసేవాడు. అయితే తనకు బ్యాంక్ మేనేజర్ గా తన కెరియర్ ఆగిపోవడం ఇష్టం లేక ఎలాగైనా సివిల్ సర్వీసెస్ లో ఉద్యోగం దక్కించుకోవాలని తనకున్న బ్యాంక్ ఉద్యోగాన్ని వదులుకొని సివిల్స్ కోసం ప్రిపేర్ అయ్యాడు. అయితే ఆయన ఎంత కష్టపడ్డా సివిల్స్ లో మాత్రం స్థానం దక్కించుకోలేకపోయాడు. దీంతో అటు బ్యాంకు ఉద్యోగం లేక, కష్టపడి చదివినా సివిల్స్ లో ఉద్యోగం పొందలేక మానసికంగా ఎంతో ఇబ్బంది పడుతుండేవాడు.అయితే ఆ తరువాత కొద్దిరోజులకు తేరుకున్న నైమిషా తండ్రి భరత్ మోహన్ తాను పొందలేని ఉన్నత హొదా ఉన్న ఉద్యోగం తన కూతురు ద్వారా అయినా సరే నెరవేర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. తన కూతురు నైమిశాను ఉన్నతాధికారిగా చూడాలని తనకున్న అనుభవంతో గైడెన్స్ ఇచ్చేవాడు. అలా గైడెన్స్ ఇచ్చే క్రమంలో ఇంటర్మీడియట్ పూర్తి అయిన తర్వాత లాసెట్ రాయించాడు. అలా రాసిన లా సెట్ లో 300 ర్యాంకు రావడంతో ఆంధ్ర యూనివర్సిటీలో న్యాయశాస్త్ర విద్యను అభ్యసించేందుకు జాయిన్ అయింది. అలా అక్కడ ఐదు సంవత్సరాలు ఇంటిగ్రేటెడ్ కోర్స్ పూర్తి చేసిన నైమిశా అనంతరం విజయనగరం లా బార్ అసోసియేషన్ లో మెంబర్ గా జాయిన్ అయింది.తరువాత జ్యుడీషియల్ సర్వీసెస్ పరీక్షలు రాసేందుకు కొన్ని మెటీరియల్స్ తీసుకొని ఇంట్లోనే ఉండి ప్రిపేర్ అవ్వడం ప్రారంభించింది. నిరంతరం తన దగ్గర ఉన్న పుస్తకాలనే చదువుతూ తెలియని విషయాలు తన తల్లిదండ్రులతో పాటు పలువురు సీనియర్ న్యాయవాదుల వద్ద తెలుసుకొని జ్యుడీషియల్ ఎగ్జామ్ రాసింది. ఎట్టకేలకు చదువు పూర్తి చేసుకున్న రెండు సంవత్సరాలకే జూనియర్ సివిల్ జడ్జిగా ఉద్యోగం పొందింది. జూనియర్ సివిల్ జడ్జి గా ఎంపిక కావడంతో కెంబూరి నైమిశా తల్లి తండ్రుల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా నైమిశ మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం తెలుసుకోవాలని, సమాజంలో మహిళలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయని తమ హక్కుల ద్వారా మాత్రమే వాటిని ఎదుర్కోవాలని చెబుతుంది.

# మహిళలకు ఉచితంగా రూ.2500! అయితే ఈ అర్హతలు ఉండాల్సిందే..!

న్యూఢిల్లీ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఢిల్లీ ప్రభుత్వం మహిళలకు గుడ్‌న్యూస్ చెప్పనుంది. ఢిల్లీలో ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన మహిళలకు రూ.2,500 అందించే మహిళా సమృద్ధి యోజనను అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జేఎల్ఎన్ స్టేడియంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పాల్గొనే మహిళా దివస్ కార్యక్రమంలో ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. బీజేపీ ఎన్నికల హామీల్లో భాగంగా మహిళా సమృద్ధి యోజనపై క్యాబినెట్ నోట్‌ను ముఖ్యమంత్రి రేఖ గుప్తా నేతృత్వంలోని ఢిల్లీ క్యాబినెట్ సమావేశం ఆమోదం కోసం శనివారం సమర్పించవచ్చని తెలుస్తోంది. ఈ పథకానికి ఆమోదం తెలిపే ముందు దాని మార్గదర్శకాలు, అర్హత ప్రమాణాలను మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది.శనివారం మధ్యాహ్నం జేఎల్ఎన్ స్టేడియంలో జరిగే ఢిల్లీ బీజేపీ మహిళా దివస్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ యూనిట్ కో-ఇన్‌చార్జ్ అల్కా గుర్జార్, రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవా, మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనితా శ్రీనివాసన్, బీజేపీ ఎంపీలు కమల్జీత్ సెహ్రావత్, బన్సూరి స్వరాజ్ సహా పలువురు సీనియర్ బీజేపీ నేతలు హాజరు కానున్నారు. ఫిబ్రవరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ అధికారంలోకి రాగానే మహిళా సమృద్ధి యోజన కింద పేద కుటుంబాలకు చెందిన మహిళలకు నెలకు రూ.2,500 అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది.21 నుంచి 60 సంవత్సరాల మధ్య వయసు, వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలకు మించని మహిళలకు ఈ పథకం వర్తించనుంది. ఈ పథకం కోసం రిజిస్ట్రేషన్ మార్చి 8న ప్రారంభమవుతుందని, అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాను తయారు చేస్తామని, ఆ తర్వాత ఆర్థికంగా పేద ప్రతి మహిళకు రూ.2,500 అందించే మొత్తం ప్రక్రియ ఒకటిన్నర నెలల్లో పూర్తవుతుందని బీజేపీ ఎంపీ మనోజ్ తివారీ గత వారం చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ విషయంలో "వాగ్దానం" చేసినప్పటికీ, బీజేపీ ప్రభుత్వం తన మొదటి మంత్రివర్గ సమావేశంలో ఈ పథకాన్ని ఆమోదించలేదని ప్రతిపక్ష ఆమ్ ఆద్మీ పార్టీ విమర్శించింది. మరి నేడు మహిళ దినోత్సవం సందర్భంగా దీనిపై ఒక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

## కేంద్రీయ విద్యాలయాల్లో ఒకటో తరగతి అడ్మిషన్లు.. ఆన్‌లైన్ దరఖాస్తులు ఎప్పట్నుంచంటే

అమరావతి :దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల్లోని కేంద్రీయ విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతి నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి అడ్మిషన్ నోటిఫికేషన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్) విడుదల చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, వాటి అనుబంధ సంస్థలు, రక్షణ రంగ సంస్థల్లో పనిచేస్తున్నవారి పిల్లలు, తల్లిదండ్రులకు ఏకైక సంతానంగా ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యం ఉంటుంది. ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదు. అర్హత ఉన్న వారు ఎవరైనా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.కేంద్రీయ విద్యాలయాల్లో 1 నుంచి 11వ తరగతి వరకు ప్రవేశాలకు సంబంధించి ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం, ఎస్టీ అభ్యర్థులకు 7.5 శాతం, ఓబీసీ అభ్యర్థులకు 27 శాతం, దివ్యాంగులకు 3 శాతం చొప్పున సీట్ల రిజర్వేషన్ ఉంటుంది. అన్ని కేంద్రీయ విద్యాలయాలకు ఇది వర్తిస్తుంది. ఒకటో తరగతిలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులకు మార్చి 31 నాటికి వయసు 6 నుంచి 8 ఏళ్ల మధ్య ఉండాలి. రెండో తరగతి ప్రవేశానికి 7-9 ఏళ్ల మధ్య, మూడు, నాలుగో తరగతులకు 8-10, 5వ తరగతికి 9-11, ఆరుకు 10-12, 7వ తరగతికి 11-13, 8వ తరగతికి 12-14, 9వ తరగతికి 13-15, 10వ తరగతికి 14-16 ఏళ్ల మధ్య నిర్దేశించిన మేరకు తప్పనిసరిగా వయోపరిమితి ఉండాలి. రిజర్వుడ్ కేటగిరీ విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది. ఒక్కో కేంద్రీయ విద్యాలయలో తరగతికి రెండు సెక్షన్లు ఉంటాయి. ప్రతి సెక్షన్‌కు 40 చొప్పున సీట్లు ఉంటాయి. రెండు సెక్షన్లు ఉండటంతో ప్రతి కేంద్రీయ విద్యాలయలో ఒక్కో తరగతికి 80 మందికి ప్రవేశం అవకాశం ఉంటుంది.

**ఎంపిక ప్రక్రియ ఎలా ఉంటుందంటే..**

ఒకటో తరగతి ప్రవేశాలు ఆన్‌లైన్ లాటరీ సిస్టమ్ ద్వారా ఎంపిక చేస్తారు. రెండు నుంచి 8వ తరగతి వరకు ప్రవేశాలకు ఎలాంటి ప్రవేశ పరీక్షలు ఉండవు. ప్రయారిటీ కేటగిరీ సిస్టం ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుంది. సీట్ల సంఖ్య కంటే దరఖాస్తులు ఎక్కువగా వస్తే మాత్రం లాటరీ సిస్టం ఎంపిక చేస్తారు. 9వ తరగతిలో ప్రవేశాలకు మాత్రం ప్రవేశ పరీక్ష ఉంటుంది. 11వ తరగతిలో ప్రవేశాలకు పదోతరగతి మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. పదో తరగతిలో మిగిలిన సీట్లు ఉంటేనే ప్రవేశాలు ఉంటాయి. ఇక 11వ తరగతి ప్రవేశాలకు రిజిస్ట్రేషన్లు పదో తరగతి ఫలితాలు వెల్లడైన తర్వాత పది రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. అలాగే 20 రోజుల్లోపు ఎంపికైన వారి జాబితాను వెల్లడిస్తారు. ఒకటో తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. ఇక రెండు ఆపై తరగతులకు మాత్రం ఆఫ్‌లైన్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవల్సి ఉంటుంది. అంటే ఆయా కేంద్రీయ విద్యాలయాలకు వెళ్లి నేరుగా దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది.

## ఏపీలోని ఈ రైల్వే స్టేషన్‌లో అందరూ మహిళా ఉద్యోగులే




అమరావతి : దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని చంద్రగిరి రైల్వే స్టేషన్‌కు ఓ ప్రత్యేకత ఉంది. తిరుపతి జిల్లాలోని ఈ స్టేషన్‌లో పనిచేస్తున్నది మహిళలే కావడం ఇక్కడి ప్రాధాన్యత. అంతా మహిళా ఉద్యోగులతోనే చంద్రగిరి రైల్వేస్టేషన్‌ను నడిపించడం.. రైల్వే శాఖ మహిళా సాధికారితకు పట్టం కడుతోంది. సమాజంలో మహిళలు ఆత్మగౌరవంతో స్వశక్తితో తమ ఆర్థిక అవసరాలను తామే తీర్చుకో గలిగేలా నిరంతర జీవనాధార అవకాశాలను స్వయంగా ఏర్పరచుకుని ఉన్నత స్థితికి ఎదుగుతున్న స్త్రీ శక్తి ప్రపంచానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉంది.ఇలా విద్య, వైద్యం, వ్యాపార రాజకీయ రంగాలతో పాటు క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ సాధికారిత దిశగా అడుగులు వేస్తున్న మహిళ లోకం ఉన్నత శిఖరాలను చేరుకుంటోంది. పురుష శక్తికి తామేమి కాదని చాటి చెబుతోంది. ఈ నేపథ్యంలోనే అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుక జరుగుతుండగా చంద్రగిరి రైల్వే స్టేషన్ ఇందుకు ఆదర్శంగా నిలిచింది. రైల్వే శాఖలో స్టేషన్ల నిర్వహణ కీలకం కాగా దక్షిణ మధ్య రైల్వే పరిధిలో మూడు రైల్వేస్టేషన్లను మహిళా ఉద్యోగులతోనే నిర్వహిస్తుండగా అందులో ఒకటి గుంతకల్లు డివిజన్ పరిధిలోని చంద్రగిరి రైల్వే స్టేషన్. ఒక చారిత్రక నిర్ణయంతో మహిళా సిబ్బందిని నియమించి స్టేషన్ నిర్వహణ చేపట్టింది. ఇందులో భాగంగానే చంద్రగిరి రైల్వే స్టేషన్‌లో స్టేషన్ మాస్టర్ నుంచి పాయింట్ విమెన్ దాకా పనిచేస్తున్నది ఉమెన్స్ కావడం ఇక్కడి విశేషం. ముగ్గురు స్టేషన్ మాస్టర్లు, నలుగురు పాయింట్స్ ఉమెన్స్‌తో పాటు ఒక సఫాయి వాలాగా ఈ స్టేషన్ లో పనిచేస్తున్న మహిళా సిబ్బంది సాధికారత వైపు అడుగులు వేస్తున్నారు. రోజు 38 దాకా ఎక్స్ ప్రెస్ రైళ్ళు, 13 ప్యాసింజర్ రైళ్ల రాకపోకలు చంద్రగిరి రైల్వే స్టేషన్‌లో కొనసాగుతుండగా గుంతకల్లు, కాట్పాడి వైపు నడుస్తున్న గూడ్స్‌లు, కోచింగ్ ట్రైన్లు చంద్రగిరి రైల్వే స్టేషన్ మీదుగా వెళుతున్నాయి. రైల్వే స్టేషన్ లో టికెట్ల విక్రయం, రక్షణ, పచ్చ జెండా ఊపడం, పారిశుధ్యం లాంటి పనులన్నీ మహిళా ఉద్యోగులు చేస్తున్నారు. రైల్వే శాఖలో 20 శాతం మంది మహిళలు పనిచేస్తున్నట్లు ఆ శాఖ లెక్కలు చెబుతుండగా పురుషులకు ఏ మాత్రం తీసిపోకుండా రైల్వే స్టేషన్ నిర్వహిస్తా మంటూస్టేషన్ మాస్టర్ సంగీతలక్ష్మి, ఆర్పీఎఫ్ కానిస్టేబుల్ కావ్య ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా దినోత్సవ వేళ అడవి ఆడబిడ్డల గుండె ఘోష.. ఆ నాలుగు కిలోమీటర్లు..!



అమరావతి : తరాలు మారినా వారి తలరాతలు మాత్రం మారడం లేదు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేళ అనకాపల్లి జిల్లాలో గిరిజన ఆడబిడ్డల ఆవేదనతో ప్రదర్శన చేశారు. తలపై అడ్డాకులు పెట్టుకుని డోలీ మోస్తూ నిరసన తెలిపారు. కొండలు గుట్టలో దాటుకుంటూ.. నాలుగో కిలోమీటర్లు నడిచారు. తమ ఆవేదన వినండి మహాప్రభో అంటూ విన్నవించారు. పాలకులు అధికారుల తీరుపై ఆవేదన చెందుతూ.. తమ కష్టాలు తీరేదెన్నడూ అంటూ అమాయకంగా ప్రశ్నిస్తున్నారు ఆ అడవి బిడ్డలు.అనకాపల్లి జిల్లా రావికమతం, వి.మాడుగుల మండలాల సరిహద్దులో సామలమ్మ కొండపై గిరిజనులు నివసిస్తున్నారు. జీలుగులోవ, పశువుల బంధ, సోంపురం బంధ, సామలమ్మ కొండ ఆదివాసి గిరిజనులు తరతరాలుగా జీవనం సాగిస్తున్నారు. వీరంతా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నారు. కనీస సౌకర్యాలు వీళ్లకు ఉండవు. విద్య వైద్యం మాట దేవుడు ఎరుగు.. తాగేందుకు కనీసం మంచినీరు సౌకర్యాలు కూడా లేవు. మహిళా గర్భం దాలిస్తే వాళ్ల భయం, బాధ వర్ణనాతీతం. ఎందుకంటే.. అత్యవసరమైనా.. అనారోగ్యమైనా.. డోలీ కట్టాల్సిందే. ఎందుకంటే ఆ ప్రాంతానికి రోడ్డు సౌకర్యం ఉండదు. వాహనాలు వెళ్లవు. అత్యవసరమైతే డోలి కట్టి కిలోమీటర్ల మేర కొండలు గుట్టలు రాళ్లు దాటుకుంటూ వెళ్లాల్సిందే. బిడ్డ కడుపులో పడి కాన్పు వరకు ప్రాణాలు ఉంటాయో లేవో అన్న ఆందోళనతో ఉంటారు ఇక్కడి ఆడబిడ్డలు, గిరిజనులు.అధికారుల చుట్టూ తిరిగినా.. పాలకులను విన్నవించినా వారి కష్టాలు తీరడం లేదు. దీంతో ఇక చేసేది లేక ఆదివాసీ మహిళలు నిరసన బాట పట్టారు. మహిళా దినోత్సవం వేల వినూత్నంగా నిరసన తెలిపి తమ ఆవేదన చెప్పే ప్రయత్నం చేశారు. సామలమ్మ కొండ నుంచి.. తలపై అడ్డాకులు పెట్టుకుని డోలి కట్టి నడిచారు. రాళ్లు రప్పలు, కొండలు, గుట్టలు దాటుకుంటూ నాలుగు కిలోమీటర్ల వరకు నిరసన ప్రదర్శన చేశారు. రావికమతం మండలం బంగారు బందరు రోడ్డు వరకు డోలీ యాత్ర చేశారు. విద్య, వైద్యం, తాగునీరు సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతున్నామని గిరిజన ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం లేక గర్భిణీల డోలీ మోతలతో ప్రాణాలు ఉంటాయో లేదో అని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ గోడు విని అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేళ అయినా తమ కష్టాలు తీర్చాలని కోరారు కిల్లో సీతమ్మ, సేదరి చిలకమ్మ ఇతర గ్రామస్తులు పాల్గొన్నారు.

## భలే ఉన్నాయ్ కదా.. మీరు ఇలాంటి పీతల్ని ఎప్పుడైనా చూశారా..?



అమరావతి :పీతల్లో చాలా రకాలు ఉంటాయి.. కొన్ని మంచి నీటి పీతలు.. మరికొన్ని ఉప్ప నీటి పీతలు.. సముద్ర తీర ప్రాంతాల్లోనూ రకరకాల పీతలు కనిపిస్తూ ఉంటాయి. నీటిలోనూ, తీరంలోనూ, ఇసుక బొరియల్లోనూ సాధారణంగా మనం వాటిని చూస్తూ ఉంటాం. కానీ విశాఖ సాగర్ నగర్ తీరంలో పసుపు రంగు పీతలు కనిపించాయి. చూడటానికి భలేగా అనిపించాయి. అటు ఇటు తిరుగుతూ.. ఒక్కోసారి ఉరుకులు పరుగులు పెడుతూ.. ఏదైనా హాని జరుగుతుందని అనిపిస్తే తనకు తాను రక్షించుకునేందుకు ముడుచుకుంటూ ఈ ఎండ్రకాయలు సందడి చేశాయి.ఇవి బొరియల్లో, లేకపోతే సముద్రంలో మాత్రమే ఉంటాయట. తీరంలో ఈ పీతలు తిరగడం అరుదని మత్స్యకారులు అంటున్నారు. పగలంతా సముద్రంలో ఉన్నా చీకటి పడేసరికి మనిషి కంటపడకుండా బొరియల్లోకి దూరిపోతాయట. ఈ పీతలు మనిషిని చూడగానే బొరియల్లో దూరికిపోతాయి లేకపోతే సిగ్గరిలా ముడుచుకుంటాయట. వలలకు ఈ పీతలు అస్సలు చిక్కవట.. కానీ భలే రుచిగా ఉంటాయని అంటున్నారు మరికొందరు మత్స్యకారులు.ఓసిపోడ్ క్వాడ్రాటా జాతికి చెందిన ఈ పీతలు.. ఉష్ణ మండల సమశీతోష్ణ ప్రాంతాల్లో నివసిస్తాయి. నిటారుగా పైకి కనిపించే వాటి కళ్ళు 360 డిగ్రీలు తిరుగుతాయి. చిన్న పీతలు వాటి ఇసుక ఆవాసాలతో కలిసిపోయేలా రహస్యంగా అదే రంగులో ఉంటాయి.

## జీవితంలో ఎన్నో కష్టాలు చూశా.. పుట్టగొడుగుల ఉత్పత్తితో అభివృద్ధి వైపు.. ఉమెన్స్ డే సందర్భంగా..



న్యూఢిల్లీ : బీహార్‌లోని నలంద జిల్లాలోని అనంతపురం గ్రామానికి చెందిన అనితా దేవి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తన స్టార్టప్ ప్రయాణం గురించి ఆమె ఎదుర్కొన్న పరిస్థితులను వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోషల్ మీడియా ఖాతా ఎక్స్‌లో పంచుకున్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోడీ ట్విట్టర్ ఖాతాలో పలువురు మహిళల ప్రయాణాన్ని వారు సాధించిన ఘనతను తెలియజేస్తూ ట్విట్టర్ హ్యాండిల్‌లో పంచుకున్నారు. అనితా దేవి 2016లో మాధోపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను స్థాపించారు. ఇప్పుడు వందలాది మంది మహిళలు ఆ కంపెనీలో పనిచేస్తున్నారు.అనంతపురం జిల్లాకు చెందిన అనితాదేవి తన మహిళా దినోత్సవం సందర్భంగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. జీవితంలో ఎన్నో ఒడిదొడుకులు చూశానని, కానీ తాను ఎప్పుడు కూడా స్వయంగా ఏదైనా చేయాలనే భావించానని, ఆ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలనని చెప్పారు. 2016లో తాను స్వయం ఉపాధి పొందాలని నిర్ణయించుకున్నానని అన్నారు. ఆ కాలంలో స్టార్టప్‌ల పట్ల క్రేజ్ బాగా పెరిగింది. అందువల్ల 9 సంవత్సరాల క్రితం తాను మాధోపూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ని కూడా స్థాపించానని చెప్పుకొచ్చారు.

**పుట్టగొడుగుల ఉత్పత్తితో స్వావలంబన దిశగా..**

ఈ రోజు నేను పుట్టగొడుగుల ఉత్పత్తి ద్వారా నా కుటుంబాన్ని పోషించడానికి పని చేస్తున్నానని అన్నారు. తన మార్గాన్ని సులభతరం చేయడమే కాకుండా, వందలాది మంది మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా స్వావలంబన సాధించానని అన్నారు. ఇప్పుడు నా కంపెనీ కూడా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు వంటి వాటిని సరసమైన ధరలకు అందిస్తుంది. నేడు ఈ సంస్థలో పనిచేస్తున్న వందలాది మంది మహిళలు జీవనోపాధితో పాటు ఆత్మగౌరవ జీవితాన్ని పొందుతున్నారని అన్నారు.

**నా స్ఫూర్తి - మహిళలను స్వావలంబనగా మార్చడానికి!**

బీహార్ ప్రభుత్వం ప్రాజెక్ట్, నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ సహాయంతో నేను పుట్టగొడుగుల ఉత్పత్తిలో శిక్షణ తీసుకుకున్నానని అన్నారు. దీని తరువాత నేను పుట్టగొడుగుల పెంపకంతో వందలాది మంది మహిళలను కూడా అనుబంధించాను. ఇప్పుడు గ్రామంలోని ప్రతి మహిళ తన కాళ్లపై తాను నిలబడాలనేది నా కల. మఖానా బోర్డు ఏర్పాటు ప్రకటన తర్వాత మఖానాకు సంబంధించిన పనుల గురించి కూడా ఆలోచిస్తున్నానని అన్నారు.

**స్వావలంబన సమాజం!**

నాతో పనిచేసే మహిళలు స్వావలంబనగా మారడం నా గొప్ప ఆనందం. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళల గౌరవం, సామాజిక స్థితిని మాత్రమే బలోపేతం చేస్తుందని నేను నమ్ముతున్నాను అని అన్నారు. ఈ రోజు నాతో ఉన్న స్త్రీలు తమ కుటుంబాలకు ఏదైనా మంచి చేస్తే, నేను దానితో చాలా సంతృప్తి చెందానని అన్నారు.

**మీరు కూడా చేయవచ్చు!**

ఈ పని నేను చేయగలిగితే ఎవరైనా చేయగలరని నా నమ్మకం ఉందన్నారు. దేశంలోని సోదరీమణులందరికీ నా సందేశం ఏమిటంటే వారు స్వయం సమృద్ధిగా మారాలి. అలాగే వారి కుటుంబాల జీవితాలను కూడా మార్చడానికి కృషి చేయాలి. మీరు మీ అంకితభావం, కృషితో ముందుకు సాగాలని సంకల్పించిన ట్లయితే, ప్రపంచంలోని ఏ శక్తి మిమ్మల్ని ఆపదని అన్నారు.

# They Deceive Us, Let Us Down: TVK Chief Vijay Targets DMK On Women's Day After Muslim Outreach





For the first time since founding Tamilaga Vettri Kazhagam, actor-turned-politician Thalapathy Vijay has openly criticized the ruling DMK government in Tamil Nadu.In a Women's Day address, he accused the government of failing to ensure women's safety and vowed political change in the 2026 elections. It comes a day after his Muslim outreach program where he hosted an iftar party in Chennai.In a video message, Vijay extended his Women's Day wishes to the women of Tamil Nadu, emphasizing that happiness is only possible when security is assured. "We all elected this DMK government together, but now we know how they deceive us and let us down when we trusted them. Change is the only constant," he declared. He urged the people to remain determined for change, assuring them, "In all situations, I will be with you, whether you are a son, brother, sister, or friend."

Vijay Hosts Iftar Party

Meanwhile, Vijay hosted a grand Iftar gathering at YMCA Grounds in Royapettah, Chennai, on Friday. He sported white attire and a skull cap and took part in the evening prayers before breaking the fast.The event, reportedly organized by Tamilaga Vettri Kazhagam, saw a massive turnout, with imams from 15 mosques across Chennai in attendance. Nearly 3,000 people were accommodated for the feast, and reports suggest that Vijay himself observed a full day of fasting.Addressing the gathering, Vijay extended his greetings to the Muslim community, acknowledging their commitment to the teachings of Prophet Muhammad and the values of humanity and brotherhood. "I am very happy to extend this warm invitation to all the Muslim relatives who followed the life of the great man Prophet Muhammad," he said.With these back-to-back public appearances, Vijay's political positioning is becoming increasingly assertive, setting the stage for a highly anticipated political battle in 2026.

# Rekha Gupta to Launch Mahila Samriddhi Yojana, Empowering Women on Women's Day




The Delhi government, led by Chief Minister Rekha Gupta, is set to launch the Mahila Samriddhi Yojana along with a scheme for free LPG cylinders during Holi and Diwali on Saturday, Women's Day. The official announcement will take place at a special Mahila Diwas programme at Jawaharlal Nehru Stadium, with BJP president JP Nadda and other senior leaders in attendance.As part of its election promises, the BJP had pledged to provide ?2,500 per month to women from economically weaker backgrounds under the Mahila Samriddhi Yojana. Now, with the government in place, the Delhi Cabinet is expected to approve the scheme in its meeting on Saturday, after which the rollout will begin. Officials estimate that around 15 to 20 lakh women will benefit from this initiative.The government is also working on an online portal for registrations to ensure a smooth and transparent process. The IT department is integrating various databases to verify eligibility and make sure only deserving beneficiaries receive the aid. The income eligibility is likely to be capped at ?2.5 lakh per year for women aged 18 to 60 years.This scheme follows similar programs launched in other BJP-ruled states, such as Ladli Behna Yojana in Madhya Pradesh and Ladki Bahin Yojana in Maharashtra. The Delhi government plans to increase the budget for the scheme in the next financial year to include all eligible women.Meanwhile, AAP has criticized the BJP for not implementing the scheme in the first Cabinet meeting as promised by Prime Minister Narendra Modi. Opposition leader Atishi wrote to CM Rekha Gupta, urging her to ensure the immediate transfer of ?2,500 to women's accounts. With Women's Day just around the corner, she said, women across Delhi are waiting for the promise to be fulfilled.With the much-awaited launch happening on Saturday, thousands of women in Delhi are hopeful that financial support will soon reach them, giving them a much-needed boost towards economic stability.

# Speculation Over Rohit Sharma's Retirement and BCCI's Future Plans



In the wake of several cricket legends announcing their exit from One Day Internationals (ODIs) following the Champions Trophy, speculation is rife about who from the Indian cricket team might join the retirement list. With cricket giants like Steve Smith, Mushfiqur Rahim, and England's captain Jos Buttler stepping down, eyes are now on Indian stalwarts Rohit Sharma, Virat Kohli, and Ravindra Jadeja, who have already exited the T20 format post the last T20 World Cup. Reports suggest that Rohit Sharma may consider retirement after the ICC Champions Trophy 2025, which is set to be held in the ODI format, though official confirmation is pending until the tournament's conclus ion.The Board of Control for Cricket in India (BCCI) hinted at potential changes to the central contracts, reflecting the evolving landscape of Indian cricket as players evaluate their careers. According to BCCI sources, discussions about Rohit Sharma's future, especially concerning his captaincy, are underway. "Rohit Sharma believes he still has the ability to play cricket. He has already been told to inform about his future plans. Retirement is his decision. But, there is a discussion going on about continuing as captain. Rohit himself understands how important a stable captain is to prepare the team for the next ODI World Cup," BCCI sources revealed. The board has also engaged with Virat Kohli, although no concerns have arisen from these discussions. The fate of Rohit's career and his role within the team remain a focal point of speculation until the Champions Trophy's end.The BCCI's considerations extend to the A+ grade contracts awarded to players exce lling across all three formats. With India's top players retiring from T20s, and potentially from ODIs next, a reevaluation of the grading system seems inevitable. "If [Rohit] leans towards retirement, the board will consider what to do next. Similarly, there is a possibility of taking action regarding the central contracts," the BCCI sources added, indicating a forthcoming shift in how player contributions are valued and rewarded. As the cricket world awaits decisions from its Indian veterans, the impact on team dynamics and the central contract system underscores the significant transitions underway in the sport.

# Andhra Pradesh Government Rules Out Immediate District Reorganization



In a recent update from the Andhra Pradesh government, it has been clarified that there are no immediate plans to modify the current district configurations within the state. This confirmation came directly from Anagani Satyaprasad, the State Revenue Minister, during a session in the Legislative Council. Despite enga ging in discussions and receiving mu ltiple inquiries about district reorganization, the government, led by Chief Minister N Chandrababu Naidu, remains steadfast in its decision not to pursue any changes at this time. Satyaprasad also took a moment to critique the prior administration under the YSR Congress Party (YSRCP) for their approach to district reorganization, calling it unscientific and disorganized. He pointed out that these changes were made without proper debate in the state cabinet, highlighting a lack of due process in previous efforts to restructure the districts. Meanwhile, he did acknowledge ongoing considerations for new revenue divisions in Addanki and Madakasira, along with proposals for Emmiganur and Udayagiri, indicating a focused approach on enhancing administrative divisions rather than altering district boundaries.The topic of district reorganization has been a subject of discussion within the state's political circles, particularly within the TDP politburo. In early February, there was a detailed conversation about the potential creation of new districts, driven by public demands and suggestions for additional districts to improve administrative efficiency. Despite these discussions, Chief Minister Naidu's administration has chosen a cautious path, prioritizing stability over major structural changes.Furthermore, despite past promises to address any issues arising from the previous government's district reorganization, Chief Minister Naidu seems reluctant to make significant alterations. This includes refrain ing from changing district headquarters, despite requests from local communities. The previous YSRCP government's reorganization efforts, aimed at creating one district per Lok Sabha constituency, faced criticism for potentially causing instability due to future delimitations. This included the creation of specific districts like Alluri Sitarama Raju (ASR) and Parvatipuram-Manyam to cater to tribal constituencies, a move that experts warned against due to the dynamic nature of Lok Sabha constituency boundaries.In essence, the Andhra Pradesh government's current stance reflects a deliberate choice to maintain the status quo regarding district organization. This decision underscores a preference for addressing administrative needs through the formation of new revenue divisions rather than undertaking comprehensive district reorganization. As the state moves forward, it seems that any structural changes to its districts will be approached with caution, taking into consideration the complexities and potential impacts of such reconfigurations on the local administrative framework and community representation.

# Trump Hits At India's Tariffs, Exposes Weak Structure

The President of the United States, Donald Trump had been particularly aggressive when it comes to the kind of tariffs that other countries are imposing on the United States. After having hit back at countries like China and Japan, already, Trump has now set his focus on India.Trump has now announced from the White House that India charges high tariffs on the United States and said that he is ready to reciprocate the same now."India charges us massive tariffs. Massive. You can't even sell anything in India. They have agreed, by the way; they want to cut their tariffs way down now because somebody is finally exposing them for what they have done." Trump stated.Trump said that the Indian government is now ready to bring down the massive tariffs that were earlier enforced. He said India is now ready to cut the tariffs after getting exposed for what they have done in the past.Considering the aggressive nature of Trump, he appears to be enforcing more strict and severe tariffs on India in order to ensure that the country reciprocate by



lowering the existing diff on the United States. This strategy appears to be working as Trump has now announced that India is ready to go bring down the tariffs that it was earlier enforcing on the United States.These tariffs include a wide range of products, including electronics, gadgets, automobile, and other key components. So it has to be seen how India will react to the new tariff system that is being enforced by the Trump administration in the United States.

## 1st Time Under Trump: US Opens H-1B visa process




..For the first time after the onset of the Donald Trump administration in the United States, the country has opened the gates for the H 1B visa registration today. With the process officially kickstarting today, here is a look into the story regarding the matter.As many as 85,000 aspirants are filing for H1B visas this year. This number could go up further in the days to follow based on the current prevailing trend.This entry process will start on March 7, and will go on till March 22. This is primarily intended to create more employment opportunities for the skilled labour from other countries in the United States.On this matter, a seasoned critic who is versed with the immigration process remarked that the newly enforced process is going to be more effective."The gold card is for big businesses focusing on high end talent to boost the economy. It's basically like an addition to the H1B Visa in a way, it's just more permanent. Most Americans would have no issue with our close neighbors to the north coming over, and I would suggest a green card/residency that lasts a certain period of time myself. So we can weed out the bad actors." The communication from the critic read.As is known, the price of each H 1B visa filing is going to be $215 which is again a standard pricing model.

## Naga Babu Files MLC Nomination in AP

It is already known that the election commission has issued the notification for fulfilling of the nominated posts in Andhra Pradesh. In this context, something very interesting happened today as Naga Babu, who represents Janasena party, filed his nomination for the MLC position today.Naga Babu filed the nomination papers for the upcoming MLC elections in Andhra Pradesh and he was accompanied by the representatives of the NDA led government of Andhra Pradesh.Telugu Desam's Nara Lokesh and Janasena's Nadendla Manohar were by Naga Babu's side as he submitted the nomination papers to the returning officer a short while ago. This is a crucial leg in the upcoming MLC nomination process.The Janasena candidate is going to be supported by Telugu Desam and BJP in the upcoming nomination process, and it is only a matter of time before his nomination gets validated by the MLA voting in Andhra Pradesh Assembly.Now that denomination process has been completed, we need to wait and see how the election process will go. But in terms of number game and the required majority, the candidate has enough impetus on his side to be nominated to the legislative council.Considering the fact that the Andhra Pradesh government had already announced that Naga Babu will be included in the state cabinet his nomination as an MLC is only going to be of formality now.The real discussion is about what will be the nature of the portfolio that will be given to Naga Babu after he gets included in the cabinet.

## Behind the Headlines: The Personal Toll of Ranya Rao's Gold Smuggling Case



In a significant development in the gold smuggling case involving Kannada actress Ranya Rao, the Directorate of Revenue Intelligence (DRI) arrested her at Bengaluru Airport for attempting to smuggle a substantial amount of gold from Dubai. Ranya Rao was found trying to smuggle 14.2 kg of gold, valued at over Rs 12.56 crore, leading to her arrest. This incident has caused quite a stir, with a photo of Rao, showcasing bruises and swollen eyes, making rounds on social media platforms.During her interrogation, Ranya Rao admitted to her involvement in the gold smuggling operation. Her confession revealed her frequent travels to Dubai over the past year, raising suspicions and leading to her arrest. Additionally, Rao's travel history includes trips to Europe, America, and the Middle East, hinting at the extensive nature of her travels which the officials are scrutinizing for any connections to international gold smuggling networks.The investigation into Ranya Rao's case has unearthed a total seizure worth Rs 17.29 crore, indicating the large scale of the smuggling operation. The authorities are delving deeper into her past travels to uncover potential links with gold smuggling rings. Ranya Rao's stepfather, DGP K Ramachandra Rao, who holds a significant position as the Chairman and Managing Director of the Karnataka State Police Housing and Infrastructure Development Corporation Ltd, has also come under the scanner, with investigators probing the possibility of any political connections to the case.Ranya Rao's emotional breakdown in court, following the special court for economic offenses in Bengaluru's decision to grant her custody to the DRI until 4 pm on March 10th, highlighted the personal toll the case has taken on her. She disclosed to the authorities that she was dealing with mental trauma and sleepless nights, a testament to the stress and pressure she is under.The actress further revealed her occupation as a freelancer in real estate in Dubai, which necessitated her frequent visits to the city. This detail adds another layer to the ongoing investigation, as it could provide insights into her travel patterns and potential motives behind the smuggling.Ranya's husband, Jatin Hukkeri, an architect known for designing various pubs and microbreweries, is also under investigation. The scrutiny of his recent transactions and travel history by law enforcement is part of a broader effort to unravel the extent of the smuggling network and identify other individuals who might be involved.

## Kamala Harris Sets Sights on California Governor: A Strategic Political Pivot

After suffering defeat in the US election to Republican Donald Trump, who clinched victory with 312 electoral votes against her 226, Kamala Harris is contemplating a pivot in her political career. Reports have emerged, citing multiple newspapers, that the former Vice President is gearing up to enter the race for California Governor. This move comes amidst whispers of her possibly sidestepping the 2028 Presidential run. Having hinted at her gubernatorial ambitions in recent appearances, Harris is expected to confirm her decision shortly.Gavin Newsom, the current Governor of California, might soon see Harris as a contender for his position. Despite the setback in the presidential race, where Harris's efforts fell short in key swing states, she remains undeterred. In her message to supporters, Harris emphasized resilience and the ongoing fight for "freedom, justice, and the future," suggesting that setbacks do not spell the end of her political journey. This spirit of perseverance underlines her potential candidacy for California's gubernatorial race.California, a state that has favored Democratic candidates for years, might prove to be a fertile ground for Harris's political resurgence. Party insiders are buoyed by the belief that Harris's candidacy would be successful, given the state's political leanings. They also disclosed her current deliberation over not pursuing a presidential bid in 2028, further indicating that her focus might be shifting more towards state-level leadership.In her aftermath of the electoral defeat, Harris shared a poignant reflection, asserting, "sometimes it takes time for positive results, but that doesn't mean she can't win." This sentiment captures the essence of her speculated gubernatorial run. Her call to her supporters to rise, engage, and fight for what they believe in not only resonates as a campaign message but also as a personal creed post-election. As California awaits her final decision, the political landscape watches with bated breath, ready for Harris's next move in her storied career.



రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM










## ఫైనల్‌లో అతడిపై వేటు - ఆ ముగ్గురు నుంచి భారత్‌కు పెద్ద ముప్పు!



...మార్చి 9న జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ 2025 భారత్ - న్యూజిలాండ్ ఫైనల్ మ్యాచ్ తుది జట్టులో ఓ మార్పు చోటు చేసుకోవచ్చని అభిప్రాయపడ్డాడు భారత మాజీ కోచ్ రవిశాస్త్రి. అందుకు గల కారణాన్ని వివరించాడు. "ఫైనల్ మ్యాచ్‌లో భారత్ - ఆసీస్ తుది జట్లలో ఓ మార్పు చోటు చేసుకున్నా నేను ఆశ్చర్యపోను. ఎందుకంటే ఈ నిర్ణయం పిచ్‌పై ఆధారపడి ఉంటుంది. ఈ టోర్నమెంట్ లో టీమిండియా- ఆస్ట్రేలియా మధ్య జరిగిన మ్యాచ్ పిచ్ ఎంతో బెస్ట్. కాబట్టి ఈ మ్యాచ్ పూర్తైన తర్వాత గ్రౌండ్స్‌మెన్‌కు దాదాపు ఐదు రోజుల గ్యాప్ దొరికింది. అందుకే 280 నుంచి 300 పరుగుల చేయగలిగే పిచ్ తయారు చేయొచ్చు." అని చెప్పుకొచ్చాడు. అయితే, ఎవరిపై వేటు వేసి? ఎవరిని తీసుకోవచ్చనేది మాత్రం చెప్పలేదు.

**ఆ ముగ్గురు నుంచి పెద్ద ముప్పు..**

న్యూజిలాండ్ జట్టులోని ముగ్గురు ప్లేయర్ల నుంచి భారత్ కు పెద్ద ముప్పు ఉందని చెప్పాడు రవిశాస్త్రి. వారి నుంచి భారత్‌కు బిగ్ ఛాలెంజ్ ఎదురుకానుందని తెలిపాడు. ఫుల్ ఫామ్‌లో ఉన్న 25 ఏళ్ల రచిన్ రవీంద్రతో జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించాడు రవిశాస్త్రి. అతడు ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో ఇప్పటికే 2 సెంచరీలు బాదాడని గుర్తుచేశాడు.ఫైనల్ లో కేన్ విలియమ్సన్ కూడా కీలకంగా వ్యవహరిస్తాడని అన్నాడు రవిశాస్త్రి. "అతడు ఎంతో నిలకడగా, కామ్ గా తన బాధ్యతను నిర్వర్తిస్తున్నాడు" అని పేర్కొన్నాడు. కేన్ మామ ఈ ట్రోఫీలో భారత్ పై (81), సౌతాఫ్రికాపై (102) అద్భుతంగా రాణించిన సంగతి తెలిసిందే. బ్లాక్ క్యాప్స్‌లో కెప్టెన్ మిచెల్ సాంట్నర్ కూడా కీలకమైన ప్లేయర్ అని అభిప్రాయపడ్డాడు రవిశాస్త్రి. "అతడు బ్యాట్, బాల్‌తో రాణిస్తున్నాడు. అతడు అద్భుతమైన తెలివైన వ్యక్తి. అతడు కెప్టెన్సీ అద్భుతంగా చేస్తున్నాడు." అని అన్నాడు.

**ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు...**

గ్లెన్ ఫిలిప్స్ అన్ ప్రెడిక్టబుల్ అని, అతడి దూకుడు ఆటతీరు అద్భుతంగా ఉందని ప్రస్తావించాడు రవిశాస్త్రి. ఫైనల్ లో అతడు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు గట్టి పోటీనిస్తాడని అభిప్రాయపడ్డాడు. "అతడు 40-50 పరుగులు చేయడంతో 2,3 వికెట్లు తీసినా ఆశ్చర్యపోనక్కర్లేదు. టీమిండియా అక్షర్ పటేల్ లేదా రవీంద్ర జడేజా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుకు పోటీగా ఉండొచ్చు." అని చెప్పుకొచ్చాడు.

## ముంబై ఇండియన్స్ అభిమానులకు బ్యాడ్ న్యూస్



ముంబై ఇండియన్స్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2025కు ముందు ముంబై ఇండియన్స్‌కు ఎదురుదెబ్బ తగిలింది. ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా వెన్ను నొప్పి నుంచి ఇంకా కోలుకోలేదని తెలుస్తోంది. దీంతో ఐపీఎల్ కు తొలి రెండు వారాల పాటు బుమ్రా దూరం కానున్నాడని సమాచారం. ముంబై ఇండియన్స్ ఆడే తొలి నాలుగైదు మ్యాచ్ లకు జస్ప్రీత్ బుమ్రా మిస్ అవుతాడని తెలుస్తోంది. ఏప్రిల్ లో ముంబై ఇండియన్స్ జట్టులో చేరే అవకాశం ఉంది.వెన్ను గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమైన బుమ్రా.. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(%జూాజు%)లో కోలుకుంటున్నాడు. బుమ్రా గాయంతోనే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో బౌలింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్ ప్రారంభంలో బౌలింగ్ చేయగలడని చెప్పడం అసాధ్యం. ప్రస్తుత పరిస్థితి ప్రకారం ఏప్రిల్ మొదటి వారం ముంబై ఇండియన్స్ జట్టులోకి తిరిగి రావచ్చని సమా చారం. బుమ్రా ఇంకా పూర్తి బలంతో బౌలింగ్ చేయడం ప్రారంభి ంచలేదని నివేదిక వెల్లడించింది. వైద్య బృందం క్రమంగా బుమ్రాకు పనిభారాన్ని, తీవ్రతను పెంచుతోంది. కొన్ని రోజుల పాటు ఎటువంటి అసౌకర్యం లేకుండా బుమ్రా బౌలింగ్ చేసే వరకు వైద్య బృందం అతడిని పర్యవేక్షించనుంది. లక్నో సూపర్ జెయింట్స్ ఫాస్ట్ బౌలర్ మయాంక్ యాదవ్ కూడా ఏప్రిల్‌లో ఐపీఎల్‌లో చేరే అవకాశం ఉంది.

**ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్ కోసం..**

ఐపీఎల్ తర్వాత భారత జట్టు ఐదు టెస్టుల కోసం ఇంగ్లాండ్ పర్యట నకు వెళ్లనుంది. ఇంగ్లాండ్ లో వీలైనన్ని ఎక్కువ టెస్టులకు బుమ్రాను ఫిట్ గా ఉంచడమే లక్ష్యం. ఇంగ్లాండ్ లో భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ గా ఉంటాడా లేదా అనేది ఇంకా నిర్ధారిం చబడలేదు. కానీ రోహిత్ తర్వాత సెలెక్టర్లు యువ కెప్టెన్ ను ఎంపిక చేయకపోతే జట్టును నడిపించడానికి బుమ్రానే ముందు వరుసలో ఉంటాడు.

## ప్రీతి జింతా వారసురాలు సొట్ట బుగ్గ నవ్వులు



తాప్సీ పన్ను పరిచయం అవసరం లేదు. సౌత్, నార్త్ పరిశ్రమల్లో సుదీర్ఘ కెరీర్ ని సాగించిన తాప్సీ, ఇటీవల ప్రయోగాత్మక కథాంశాలతో నటిగా మంచి పేరు తెచ్చుకుంది. మునుముందు తన పంథాను వీడకుండా, నాయికా ప్రధాన పాత్రల్లో నటిస్తోంది. ఇటీవలే తన విదేశీ ప్రియుడు మాథియాస్ బోని పెళ్లాడిన సంగతి తెలిసిందే.ప్రస్తుతం సంసార సాగరంలో సరిగమల్ని ఆస్వాధిస్తూనే, సినిమా కెరీర్ ని చక్కదిద్దుతోంది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో తాను బాలీవుడ్ లోకి రావడానికి కలిసొచ్చిన ఓ అంశం గురించి మాట్లాడింది. సీనియర్ బ్యూటీ ప్రీతి జింతాతో పోలిక ఉండటం వల్లే తాను బాలీవుడ్‌లోకి వచ్చానని, ప్రీతితో సమానంగా కనిపించడం వల్లే తాను ఆ అంచనాలకు తగ్గట్టుగా నటించాల్సి వచ్చిందని తాప్సీ పన్ను వెల్లడించింది.నిజమే.. తాప్సీ నవ్వితే సొట్టబుగ్గలు కనిపిస్తాయి. ఆ అందమైన రింగుల జుత్తు, రంగు రూపం పరంగా ప్రీతి జింతాతో పోలికలు ఉన్నాయి. గ్లామర్ ఎలివేషన్ లోను ఆ ఇద్దరి మధ్యా సారూప్యతలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు డ్యాషింగ్ లేడీ పాత్రలతో ప్రీతిని మించిపోతోంది తాప్సీ. ఇక తన కెరీర్ జర్నీలో ఆరంభం బొద్దుగా కనిపించిన తాప్సీ ఇటీవల పూర్తి జీరో సైజ్ తో ఆశ్చర్యపరుస్తోంది. తాజాగా తాప్సీ షేర్ చేసిన ఫోటోషూట్ లో మైనస్ (జీరో కంటే తక్కువ)లో కనిపించి బిగ్ షాకిచ్చింది. ఈ ఫోటోగ్రాఫ్స్ చూశాక.. జీరో సైజ్‌లో బెబో కరీనానే కొట్టేస్తోంది! అంటూ అభిమానులు జోరుగా కామెంట్లు చేస్తున్నారు.

## సిల్క్ స్మిత ధైర్యాన్ని ప్రశంసించిన స్టార్ హీరోయిన్



లైంగిక వివక్ష, స్త్రీ పురుష విభేధం గురించి ప్రస్థావించారు స్టార్ హీరోయిర్ విద్యాబాలన్. తన కెరీర్ ప్రారంభంలో ఎదురైన పోరాటాల గురించి బాలన్ ని మీడియా ప్రశ్నించగా, దానిని ఎప్పుడూ పోరాటంగా చూడలేదని, ప్రయాణంలో భాగంగా మాత్రమే చూశానని విద్యా చెప్పారు. దక్షిణ భారత కుటుంబం నుండి వచ్చిన బాలన్ సహనం ముఖ్యమని నమ్ముతుంది. తిరస్కరణలను ఎదుర్కొన్నప్పటికీ అవకాశాలను వదులుకోవాలని ఎప్పుడూ భావించలేదు. కఠినమైన సమయాల్లో తనను తాను బెస్ట్ గా ఉంచుకోవడానికి కుటుంబం మద్దతుగా నిలిచిందని తెలిపారు బాలన్.అలాగే బాలీవుడ్ సమాజంలో ద్వంద్వ ప్రమాణాల గురించి చర్చిస్తూ, తెరపై బలమైన వ్యక్తిత్వం ఉన్న స్త్రీ పాత్రల్లో నటించినా కానీ, నిజ జీవితంలో ఎల్లప్పుడూ స్త్రీలు గౌరవం అందుకోలేరని విద్యా ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సమస్యలు సామాజికమైనవి. నిజానికి మహిళలు పోటీ పడటం కంటే ఒకరినొకరు ఆదరించడంతోనే సరిపుచ్చుతారని బాలన్ వ్యాఖ్యానించారు. పురుషాధిక్య ప్రపంచంలో నాయికా ప్రధాన చిత్రాలు తీయాల్సిన అవసరం గురించి బాలన్ మాట్లాడారు. మహిళలు కూడా పురుషులతో సమాన ప్రాతినిధ్యం సాధించిన తర్వాత అణగిమణిగి ఉండాల్సిన పని లేదని బాలన్ అన్నారు.మహిళా సాధికారత గురించి మాట్లాడుతూ.. కేవలం నటిగా అడుగు పెట్టడం మాత్రమే కాదు,..తమదైన మార్గాన్ని నిర్ణయించుకునే శక్తిని కలిగి ఉండటం సాధికారత అని పేర్కొంది. ది డర్టీ పిక్చర్‌లో తన పాత్రను ప్రతిబింబిస్తూ, నిజమైన సాధికారత ప్రతికూల పరిస్థితుల్లో కూడా సొంత ఎంపికలతో ముందుకు సాగడమేనని అన్నారు. తన నిబంధనల ప్రకారం.. జీవితాన్ని గడపడంలో సిల్క్ స్మిత ధైర్యాన్ని బాలన్ మెచ్చుకుంది. బాడీ ఇమేజ్‌పై పరిశ్రమకు ఉన్న వ్యామోహాన్ని విద్యా బాలన్ పరిహాసంగా ప్రస్తావించింది. ప్రజలు నిరంతరం డైట్ ప్లాన్‌లను ఎలా సూచిస్తున్నారో కూడా తెలిపింది. ఇటీవలే బాలన్ ను ఫెడరల్ బ్యాంక్ తమ బ్రాండ్ ప్రమోటర్ గా ఎంపిక చేసుకుంది. ఈ సందర్భంగా విద్యా మాట్లాడుతూ-ది డర్టీ పిక్చర్ విజయం తర్వాత ఆమెకు బ్రాండ్ ఎండార్స్‌మెంట్స్ కోసం చాలా ఆఫర్లు వచ్చాయని వెల్లడించింది.కానీ దురదృష్టవశాత్తు కార్ బ్రాండ్‌లు, బ్యాంకులు ఎప్పుడూ తనను సంప్రదించలేదు. మహిళలు డ్రైవింగ్ చేయడానికి, ఆర్థిక నిర్వహణకు సరిపోరని పరిమితం చేయబడ్డారని బాలన్ గ్రహించినట్టు తెలిపారు. సమాజంలో అంతర్లీనంగా ఉన్న లైంగిక వివక్షను ఎత్తి చూపారు.భారతదేశంలో మహిళలు తమ ఆర్థిక వ్యవహారాలను తమ తండ్రి లేదా భర్త చేతిలో వదిలేయాలని భావిస్తున్నారని విద్యా అన్నారు. ఆర్థిక వ్యవహారాల్లో స్వతంత్రురాలైనప్పటి నుండి బాలన్ ఎక్కువ డబ్బు సంపాదించడం ప్రారంభించింది. మహిళలు తమకు అవసరమైన డబ్బును తామే ఆర్జించాలని బాలన్ ప్రేరణనిచ్చింది.

## సింహాం వేటకు ముహూర్తం ఫిక్సైందా?



సూపర్ స్టార్ రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దర్శకత్వంలో జైలర్ -2కి సన్నాహాలు జరుగుతోన్న సంగతి తెలిసిందే. జైలర్ హిట్ అయిన అనంతరం నెల్సన్ పార్ట్ -2 పనుల్లోనే నిమగ్నమై పని చేస్తున్నారు. రజనీకాంత్ కూడా రెండవ భాగానికి గ్రీన్ సిగ్నెల్ ఇవ్వడంతో మరో హీరో ఆలోచన లేకుండా నెల్సన్ అప్పటి నుంచి ఇప్పటి వరకూ అదే పనిలో ఉన్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధమైంది.ప్రీ ప్రొడక్షన్ పనులు కూడా పూర్తయ్యాయి. ఈనేపథ్యంలో తాజాగా రజనీకాంత్ డేట్లు కూడా కేటాయిం చినట్లు తెలుస్తోంది. వచ్చే వారంలో ఈ సినిమా తొలి షెడ్యూల్ చెన్నైలో ప్రారంభమవుతుందని సమా చారం. యాక్షన్ సీక్వెన్స్ తో చిత్రీకరణ మొదలు పెడుతున్నారుట. అనంతరం తదుపరి షెడ్యూల్స్ గోవా, తేనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించనున్నారని సమాచారం. ఇందులో రజనీకాంత్ ముత్తువేల్ పాండియన్ గా కనిపించనున్నారు.అలాగే జైలర్ లో నటించిన మోహన్ లాల్, శివరాజ్ కుమార్ పాత్రలు కూడా యధావిధిగా రెండవ భాగంలోనూ కొనసాగుతాయని చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. వీటితో పాటు అదనంగా మరికొంత మంది స్టార్లు కూడా భాగమవుతున్నట్లు తెలుస్తోంది. జైలర్ కి వచ్చిన రెస్పాన్స్ ఆధారంగా సినిమా స్పాన్ పెంచినట్లు తెలుస్తోంది. జైలర్ బాక్సాఫీస్ వద్ద 600 కో ట్లకు పైగా వసూళ్లను సాధించింది.దీంతో పాన్ ఇండియాకి మరింత కనెక్టింగ్ ఉండేలా నెల్సన్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రజనీకాంత్ కూలీ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమా షూటింగ్ అనుకున్న సమయానికి పూర్తి కాలేదు. ఈ నేపత్యంలోనే జైలర్ 2 షూట్ కూడా డిలే అయింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM